కీర్తనలు

# గీత గోవిందము-ఆంధ్రష్టపది



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ద
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

“ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్” ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుపమనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

“ మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి “

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!


మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

# గీతగోవిందము. ★ ఆంధ్రాష్టపది.



★ ★

జయదేవమహాకవి ★ వేంకటాద్ర్యప్పారావు.

ష్టాకిస్టు :

రైతు బుక్ డిపో.,

ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు,

రాజమండ్రి.

శ్లో॥ సకల భువననాథం సంతతా ంగ యుక్తం
గమ విదిత నిత్యైకైప చైతన్య రూపమ్ ।
నిరుపమ గుణదీప్త్యా వీత మోహాంధకారం
పరమ పురుష వేషం తం స్మరామి ప్రపూర్ణమ్॥

శ్లో॥ స్మర హృదయ మదీయం జీవనాధార మేకం
మునిజనగణవంద్యం వేదవాక్య ప్రమాణమ్ ।
తిమిర హరణ దీప్తిం దీన సంసార పారం
సకల జగదతీతం సచ్చిదానంద రూపమ్॥

శ్లో॥ మరకతమణిమాల్యాలంకృతాత్యంతశోభం
శతమదన సమానం శ్యామ మేఘాభిరామమ్।
వ్రజవిహరణలోలం వంశవాద్యానురాగం (మోదం)
స్మర హృదయ నితాంతం శ్రీ యశోదాకుమారమ్॥

(కుమారీ లలిత)

తే॥ లలిత కాంతోపభోగ విలాస విధిని,
కమల! యెంతయు మృదులాంగ కలితవగుచు
రమ్య మధురోప భోగ్యమౌ సర్జము వోలె
నీవు సంతోషపెట్టవె దేవదేవు,

(శ్రీగుణరత్నకోశము.)

1 వ మార్పు పద్యము.

మత్తకోకిల. చేరె మబ్బులు పైన, కానుగుచెట్లచే వని చీకటౌ
భీరు వీతడు రేయి, రాధిక! పేర్మి నీ విలు సేర్పవే
శౌరి నందుడు నిట్లు రాధను గార్చి మాధవునంపగా
వారి లీలలు దారికోనల వర్ధిలెన్ యమునాతటిన్

శ్రీ



# గీతగోవిందము

శ్రీ జయదేవ మహాకవి

## ఆంధ్రాష్టపది


శ్రీ రాజా వేంకటాద్ర్యప్పారావు

బహద్దర్, జమీందార్ ఆఫ్ ఉయ్యూర్.


గ్రంథ పర్యాలోకన:

శ్రీమాన్ బొమ్మకంటి వీరరాఘవాచార్యులవారు

ఆగిరిపల్లి శ్రీశోభనాద్రి లక్ష్మీనృసింహస్వామి—నూజవీటి

ప్రభువుల — అభిమానదైవము.



ప్రహ్లాదేంకురిత శ్శుభవ్రత మహీశా.సేతు వృద్ధింగతః
శాంతిక్షాంతి ఫలప్రసూన భరిత శ్చాష్టాంగశాఖోచ్ఛ్రితః
భవ్య శ్రీహరిభక్తి కల్పపదపో వైరాగ్య వల్ల్యాశ్రిత
స్సంతన్యా దిహా వో౽క్షయం సుమనసాం మోక్షామృతాఖ్యం ఫలమ్॥
విశ్వత్రాణ, విధాన, సంహృతి, ముఖవ్యాపార లీలాపరో
విశ్వాతీత విచిత్రశక్తి మహితో, విశ్వార్చితాంఘ్రిద్వయః
శశ్వత్సర్వ ఫలప్రదః శ్రితతతే ర్వశ్య స్సదానందదో
దిశ్యా దశ్వముఖో విభు ర్విధిశివాభిధ్యానభూమిః ప్రమాఙ్॥

(శ్రీరాజ్యలక్ష్మీ పరిణయ నాటకమ్)

భుజంగప్రయాతమ్॥ సదా సజ్జనానాం ముదం సందధానం
నిదానం శుభానాం నిధానం గుణానామ్
శుభాద్రౌ వసంతం సతాం హృద్వసంతం
భజే సంతతానంద యుక్తాంతరంగః॥

బొమ్మకంటి వీరరాఘవాచార్యాః,
ఉయ్యూరు సంస్థానాస్థాన విద్వాంసః.

# విషయసూచి.

ప్రార్థనలు.
శ్రీ జయదేవకవి
శ్రీ గీతగోవిందము — ఆంధ్రాష్టపది

| | | | |
|---|---|---|---|
| 1 వ అష్టపది. | | పేజీ | 4 |
| 2 వ ,, | ... ... | ,, | 8 |
| 3 వ ,, | ... ... | ,, | 10 |
| 4 వ ,, | ... ... | ,, | 14 |
| 5 వ ,, | ... ... | ,, | 16 |
| 6 వ ,, | ... ... | ,, | 18 |
| 7 వ ,, | ... ... | ,, | 22 |
| 8 వ ,, | ... ... | ,, | 26 |
| 9 వ ,, | ... ... | ,, | 28 |
| 10 వ ,, | ... ... | ,, | 32 |
| 11 వ ,, | ... ... | ,, | 34 |
| 12 వ ,, | ... ... | ,, | 38 |
| 13 వ ,, | ... ... | ,, | 42 |
| 14 వ ,, | ... ... | ,, | 44 |
| 15 వ ,, | ... ... | ,, | 46 |
| 16 వ ,, | ... ... | ,, | 48 |
| 17 వ ,, | ... ... | ,, | 50 |
| 18 వ ,, | ... ... | ,, | 54 |
| 19 వ ,, | ... ... | ,, | 56 |
| 20 వ ,, | ... ... | ,, | 62 |
| 21 వ ,, | ... ... | ,, | 66 |
| 22 వ ,, | ... ... | ,, | 68 |
| 23 వ ,, | ... ... | ,, | 70 |
| 24 వ ,, | ... ... | ,, | 74 |

ఆంధ్రాష్టపదీ కృతికర్త వంశము

ఆంధ్రాష్టపదులు పాటలో

సంస్కృతాష్టపదుల గమనికను అనుసరించును.



జతగూడి బాల్యంపు సయ్యాటలన్ దీర్చి, జతగూడి పశువుల సాక నేర్చి
జతగూడి వనకేళి సరళిన్ మురళినూది, జతగూడి నదులను సరసులీది
జతగూడి పండ్లవృక్షములఁ బ్రాకఁగఁజాలి, జతగూడి కోన కొండ చఱులఁదాలి
జతగూడి చదువులన్ స్పర్ధలన్ బెంపొంది, జతగూడి గురుల ప్రశంసనంది
జతగూడి క్రతువులన్ సంబరమ్ములఁజూచి, జతగూడి దీనులౌ జనులఁగాచి
జతగూడి క్లిష్టమౌ సంశయమ్ములమీటి, జతగూడి యెన్నొ సంస్థితులదాటి
జతగూడి దేవతాయతనముల్ సేవించి, జతగూడి వలపుటాసల వహించి

నేటికిన్ పావనత మించి, నెలవుగాంచి
ప్రేమఁ గల్పవృక్షమ్మును పెంచినాము
చెలియ దీనిపై నిప్పుడు విసుగుగొనెదొ?
యింతవఱంగల యాప్తత నెన్ని కొనెదొ!

# శ్రీజయదేవకవి.

## ఉత్కళదేశీయులు, బిందుబిల్వ గ్రామస్థులు, శ్రీ జగన్నాథభక్తులు.

10 వ శతాబ్దమున వంగదేశ ప్రభువులా లక్ష్మణసేన మహారాజు నాస్థాన విద్వాంసులౌ ఉమాపతి శ్రుతిధరాది పండితవర్గములో జయదేవకవియు నొకరై వెలసెను.

శ్రీ రమాదేవి శ్రీభోజదేవులు యీమహాకవితల్లిదండ్రులు. పవిత్రతమమౌ ప్రేమకు పాత్రురాలై, స్వామిభక్తిలో పతికి సర్వవిధముల ననుచారిణియౌ శ్రీ పద్మావతీదేవి యీకవియొక్క సతీమణి ఈకవియొక్క చంద్రాలోకము, రతిమంజరి, కారకవాదము, తత్త్వచింతామణి అను నితరగ్రంథములు వీరి అసమానపాండిత్యమును తెల్పును. శృంగారమాధవీయచంపు, కృష్ణదాస బిరుద నాయకుతో రచించిన వారీకవియే కావచ్చును. ఈకవి మహాభక్తులు. వీరి భక్తిని ప్రకటించు కథలనేకములు ఉత్కళ దేశమున వాడుకలోనున్నవి.

శ్రీ జగన్నాథక్షేత్రవర్తియౌ సాత్వికుండను రాజుకూడ ఒక గీతగోవిందమును రచించి జయదేవ గీతగోవిందమునకు సాటిగా శ్రీ స్వామిసన్నిధిని మెప్పుబడయ యత్నించెనట. అందుకు శ్రీపతిగాని, భక్తులుగాని అంగీకరింపలేదట అంతట సాత్విక రాజు, దుఃఖితుడు కాగా స్వామిభక్తుడౌ నాతని దుఃఖోపశాంతికై వారిగ్రంథము నుండి కొన్ని శ్లోకములు జయదేవుని గ్రంథమున సమీకరించబడుటకై యేర్పాటు జరిగెనట. ఇందుచే జయదేవాష్టపదిలోని కథకు మిగుల చెందనివి కొన్ని శ్లోకములు సర్గాంతాదులు ప్రక్షిప్తములని యూహింపవచ్చును.

మఱియు, శ్రీ జగన్నాథము సేవింపవచ్చిన ఒక వైశ్య భక్తుని ప్రార్థనపై జయదేవులు అతని గ్రామమునకు వెళ్లి కొన్నిదినములచ్చట భక్తుల తరింపజేసి మఱలి వచ్చునపుడు బహుమానము నంగీకరింపని జయదేవస్వామికి తెలియకుండ వారి పెట్టెలలో కొంతధన మావైశ్యులు గాచి పంపిరట. అది వైశ్యభటులెఱిగి మార్గారణ్యమున జయదేవస్వామికి అపచారమొనర్చి ఒక శిథిలకూపమున ప్రాణావశిష్టునిగా వదలి ధనముతో పారిపోయిరి. మఱియొకరాజా యడవికి వేటకువచ్చి జయదేవస్వామిని కని పెట్టి తన సంస్థానమునకుం గొంపోయి ఉపచరించి సేవించుచుండె. కొన్నాళ్ళకు జయదేవునికి నెగ్గుసేసిన భటులును ఆనగరమునకేవచ్చి, జయదేవుని కంటంబడిరి.

వారికెట్టి ప్రత్యపకృతియు తలపక, జయదేవులు వారల బహూకరించి పంపిరి. మఱియు, వారల తరణోపాయమునకు కారణులైరి ఈకథ కేవలము పరమ సాత్విక లక్షణము సూచించును.

జయదేవుని పత్నియౌ పద్మావతీదేవియు రాజపత్నియు నుండగా మఱియొక సతీమణి యొక్క సహగమనవార్త విని ఆమెను మెచ్చని పద్మావతియొక్క పత్యనురాగాతిశయమును పరిశీలించుటకై రాజుభార్య, జయదేవస్వామి మృతిని సూచించు ఒక మిథ్యావార్త వినిపించినంతనే పద్మావతీదేవి తత్క్షణమే మృతిఁబొందెను ఇది

మొఱలింగి జయదేవస్వామి, "ప్రియే! చారుశీలే" అను అష్టపది గానముచేసి స్వామిని ప్రార్థింపగా, పద్మావతి పునర్జీవితయయ్యె.

ఈకథచే పద్మావతీదేవి పత్యనురాగాతిశయమును, జయదేవుల భక్తి నిరూఢియు, విశదమగుచున్నవి

శ్రీ జయదేవులు ఒక భాగవతము రచించినట్లును, ఆగ్రంథమును అంగీకరించు నుద్దేశముతో శ్రియఃపతి బ్రాహ్మణరూపమున వచ్చి మర్యాదలీల సల్పి తుదకు తన దివ్యమంగళ శ్రీకృష్ణరూపమున ప్రత్యక్షమై తానే జయదేవ భాగవతమును నృత్యగానములతో పఠింప మెచ్చెననియు, ఒక కథకలదు ఇందువల్ల జయదేవులు ఒక భాగవతము అనగా గీతగోవిందములోని కథకు తరువాత శ్రీకృష్ణుని చరిత్ర కూడ రచించిరనియు, అదియు గేయరూపకముగ నుండెననియు నూహింపవచ్చును. ఈ గ్రంథము నేడు ప్రచారమునకు లభ్యమైనట్లు కన్పించదు.

పరమేశులు జయదేవుల కాశికి దోడ్కొని రమ్మని గణపతిని బంపిరనియు, గణేశులు ఒక విప్రరూపంబున జగన్నాథమునకువచ్చి జయదేవునితో వాగ్వాదము కల్పించుకొని గీతగోవిందశాస్త్రమునుగూర్చి కాశిలోని మహాపండితుల పరీక్షకు ఒప్పించి, జయదేవుని, పద్మావతిని, సాత్వికరాజును కాశికి గొంపోయెను. అక్కడ పరమశివులు ఒక పండిత సన్యాసిరూపమున వీరికి దర్శనమిచ్చి గీతగోవిందములోని శృంగార రసౌచితిని చర్చించి. అందుకు తగిన పరీక్షగా పలుమంది యెదుట గీతగోవిందమును గంగానదిలో వేయించిరి. గ్రంథము గంగా ప్రవాహమునకు ఎదురుగా తేలివచ్చెను అంతట సర్వదేవతలు, పరమశివులు, బ్రహ్మ ప్రత్యక్షమైరి శ్రీకృష్ణస్వామియు ప్రత్యక్షమై గీతగోవిందములోని శృంగారౌచితిని అంగీకరించిరి. ఈ కథచే జయదేవులు కాశీయాత్ర చేసిరనియు, అక్కడ కొందఱు పండితులు గీతగోవిందములోని శృంగారౌచితిని చర్చించి అంగీకరించిరనియు తెలియందగును.

## స్వాపదేశార్థము.

కేవల శృంగార భావమే గాక గీతగోవిందమునకు వేదాంతార్థము కూడ జయదేవ కవి హృదయమని పండితుల యుద్దేశము.

శ్రీకృష్ణుడే పరమాత్మగా, రాధాదేవియే జీవుడుగా; చెలికత్తెయే ఆచార్యులుగా, బృందావనమే లీలావిభూతిగా, అంతరార్థము సూచింపబడెనని కొందఱి అభిప్రాయము.

శ్రీకృష్ణుడు పరమాత్మ. రాధాదేవి ఆ పరమునికి అనపాయినియగు ప్రకృతి శక్తి. వీరితో నుండు జీవచైతన్యమే చెలి. శ్రీరాధాకృష్ణుల సంయోగ వియోగమందామెను గల కష్టసుఖార్తియే గురుస్వామియను పరమ వేదాంత భావమే భవ్యమైనదని ఆంధ్రాష్టపదీకవి హృదయము.

# ఆంధ్రాష్టపది.



తన్వీవృత్తము. ౧


శ్రీరహి రాధా ! జలదముపయినన్, చీకటి మ్రాకులగమిభువిలోనన్
చేరెను ; నీవే యితనిగృహముఖన్ చేర్పుము భీరు వితడు నిసిమైనన్
కూరిమి నందుండిటులన, యమునా కూల నికుంజకుజ నరణి కోనన్
రా, రసలీలా విలసన మలరెన్ రాధకు మాధవునకుఁదగు కానన్



౧ శ్లో॥ “ మేఘైర్మేదుర మంబరం, వనభువ శ్శ్యామా స్తమాలద్రుమైః
నక్తం, భీరు రయమ్, త్వమేవ తదిమం రాధే! గృహంప్రాపయ”
ఇత్థం నన్ద నిదేశత శ్చలితయోః ప్రత్యధ్వకుంజ ద్రుమమ్
రాధామాధవయో ర్జయంతి యమునాకూలే రహః కేళయః॥

౨ శ్లో॥ వాగ్దేవతా చరిత చిత్రిత చిత్త సద్మ
పద్మావతీచరణ చారణ చక్రవర్తీ
శ్రీవాసుదేవ రతికేళి కథా సమేతమ్
ఏతం కరోతి జయదేవ కవిః ప్రబన్ధమ్.

3 శ్లో॥ యది హరిస్మరణే సరసం మనో
యది విలాస కలాసు కుతూహలమ్
మధుర కోమల కాంత పదావళీమ్॥
శృణు తదా జయదేవ రసస్వతీమ్॥



౧ “ రాధా! మబ్బులుగూడె పైన, నిరులున్ గ్రమ్మెన్ దమాలాటవిన్,
వే ధామంబున నింక జేర్చుము నిశన్ భీతిల్లు నీ కృష్ణు నీ
వే! ధన్యా!” యని నందుడంప యమునా హేలన్ జనన్ దారిలో
రాధామాధవకేళి కుంజతరులన్ రాజిల్లె సానందమై.

౨ సుగంధి॥ శ్రీవచోధిదేవి లీలఁ జిత్ర చిత్త సద్మ, ప
ద్మావతీ మనోజ్ఞ నృత్యమాన్య చక్రవర్తియై
శ్రీవరాభి హేళి కేళి జెల్వమై వహిల్ల జే
దేవుడుల్లసిల్లు భవ్య దివ్యకావ్య శైలిమై.

3 ఉత్సాహ॥ సరస మే? మనంబు శ్రీశు సంస్మరించు ధన్యతన్
వర కుతూహలమ్మె? కలల వైభవాభిలాషలన్
సరల తరల వచన రుచిర శైలి దేలు రచనలన్
పరమము జయదేవు వాణి భక్తులార! వినుడికన్

౪ శ్లో॥ వాచః పల్లవయ త్యుమాపతిధర
స్సందర్భశుద్ధింగిరామ్
జానీతే జయదేవఏవ
శరణశ్లాఘ్యో దురూహద్రుతేః
శృంగారోత్తర సత్ప్రమేయ రచనై రాచార్య గోవర్ధన
స్పర్ధీ కోపి న విశ్రుత శ్రుతిధరో
ధోయీ కవి క్ష్మాపతిః॥

## ప్రథమాష్టపదీ.

(మాళవ రాగేణ గీయతే)

ధ్రువమ్. ప్రళయపయోధిజలే—ధృత వానసి వేదమ్
విహిత వహిత్ర—చరిత్ర మఖేదమ్
కేశవ! ధృతమీనశరీర! జయ జగదీశ! హరే!

1 క్షితి రతి విపులతరే—తవ తిష్ఠతి పృష్ఠే
ధరణి ధరణ కిణ చక్ర గరిష్ఠే
కేశవ ధృత కచ్ఛప రూప! జయ జగదీశ! హరే!

2 వసతి దశనశిఖరే—ధరణీ తవ లగ్నా
శశిని కళంక కళేవ నిమగ్నా
కేశవ! ధృతసూకరరూప! జయజగదీశ! హరే!

3 తవ కరకమల వరే—నఖ మద్భుతశృంగమ్
దళిత హిరణ్యకశిపు తనుభృంగమ్
కేశవ! ధృత నరహరిరూప! జయ జగదీశ! హరే!

ర మొల్లంపువాక్యముల్ పల్లవింపఁగఁజేసి
నుతిగాంచు నయ్యుమాపతి ధరుండు
సందర్భ శుద్ధినిం బొందించుఁ బదవృత్తి
గరిమలన్ జయదేవ కవివరుండు
ఊహాకందని శబ్ద బాహుళ్య వేగంబు
లురలించి విరలించు శరణసూరి
శృంగార కావ్యావళిఁగూర్చు ననమాన
వస్తు సాధనల గోవర్ధనుండు
సకల పండిత సన్నుత సత్కవిత్వ
శోభితాభిధానుండౌను శ్రుతిధరుండు
పండిత స్తవనీయమహా ప్రతిభమించు
సర్వ కవిరాజ సన్నుత స్థాయి ధోయి.

1 వ అష్టపది—దశావతారములు.

ప. ప్రళయాబ్ధిజలముపై - బలిమి నోడ రూపై
తొలివేదములకు - వెలసితి వారిపై
కేశవ! ఓమ్, మీనావతార! జయ జగదీశ! హరే!

1. గిరిమోసిన వేళన్ - కిణచక్రము దేలన్
ధర నీ మూపున, స్థిరయౌ లీలన్
కేశవ! ఓమ్, కూర్మావతార! జయ జగదీశ! హరే!

2. అల నీ కోరకొనన్ - వెలసెను భూమి గసన్
నెలకళ మునుకల - లలి నీడ యునన్
కేశవ! ఓమ్, వరాహావతార! జయ జగదీశ! హరే!

3. ఖర నఖరాగ్రమొగిన్ - కరకమలమునఁ దగెన్
హిరణ్యకశిపుని శరీర నులిగన్
కేశవ! ఓమ్! నరసింహావతార! జయ జగదీశ! హరే!

4. ఛలయసి విక్రమణే - బలిమద్భుతవామన !
పద నఖ నీర జనిత జన పావన !
కేశవ ! ధృత వామనరూప ! జయ జగదీశ ! హరే !

5. క్షత్రియ రుధిరమయే - జగదపగత పాపమ్
స్నపయసి పయసి శమిత భవ తాపమ్
కేశవ ! ధృత భృగుపతిరూప ! జయ జగదీశ ! హరే !

6. వితరసి దిక్షురణే - దిక్పతి కమనీయమ్
దశముఖ మౌళి బలిం రమణీయమ్
కేశవ ! ధృత రామశరీర ! జయ జగదీశ ! హరే !

7. వహసి వపుషి విశదే - వసనం జలదాభమ్
హలహతి భీతి మిళిత యమునాభమ్
కేశవ ! ధృత హలధరరూప ! జయ జగదీశ ! హరే !

8. నిందసి యజ్ఞ విధే - రహహ శ్రుతి జాతమ్
సదయ హృదయ దర్శిత పశుఘాతమ్
కేశవ ! ధృతబుద్ధశరీర ! జయ జగదీశ ! హరే !

9 మ్లేచ్ఛ నివహ నిధనే - కలయసి కరవాలమ్
ధూమకేతు మివ కిమపి కరాళమ్
కేశవ ! ధృత కల్కి శరీర ! జయ జగదీశ ! హరే !

10 శ్రీ జయదేవ కవే - రిద ముదిత ముదారమ్
శ్రుణు శుభదం సుఖదం భవసారమ్
కేశవ ! ధృత దశవిధరూప ! జయ జగదీశ ! హరే !

౨ శ్లో॥ వేదా నుద్ధరతే జగన్నివహతే భూగోళ ముద్బిభ్రతే
దైత్యం దారయతే బలిం ఛలయతే క్షత్రక్షయం కుర్వతే
పౌలస్త్యం జయతే హలం కలయతే కారుణ్యమాతన్వతే
మ్లేచ్ఛాన్మూర్ఛయతే దశాకృతికృతే కృష్ణాయ తుభ్యం నమః॥

4. మించిన బలినొంచన్ — మీ పదములు పెంచన్
అంచిత నఖజలమున్ధరించున్
కేశవ! ఓమ్! వామనావతార! జయ జగదీశ! హరే!

5. భవతాపములుడుగన్ — భువి పాపములడగన్
అవని క్షత్రరుధిరాంబువు గడుగుట
కేశవ! ఓమ్! పరశురామావతార! జయ జగదీశ! హరే!

6. రావణు పది తలలన్ — నీ వనిలో బలులన్
గావించి సుతిచినావు దిక్పాలురకు
కేశవ ఓమ్! రామావతార! జయ జగదీశ! హరే!

7. తెలిమేనోలయు మిముకు — లలి నీలాంబరముకు
గలిసె నాగలికిఁ దలకు యమునముకు
కేశవ! ఓమ్ హలధరావతార! జయ జగదీశ! హరే!

8. శ్రుతులు యజ్ఞవిధులకు — కృతమగు పశువధలకు
ప్రతిఘటియించితి—వతి దయాధినిధులకు
కేశవ! ఓమ్! బుద్ధావతార! జయ జగదీశ! హరే!

9 దురుసుల వధింపగా — ధూమకేతు వగుగా
తురగముపై నీ — కరవాలమెగా
కేశవ! ఓమ్! కల్క్యవతార! జయ జగదీశ! హరే!

10. నయము శుభాశయమగా — భయహరమగా ప్రియమగా
జయదేవు కవిత — జ్ఞానోన్నయమగా
కేశవ! ఓమ్! దశావతార! జయ జగదీశ! హరే!

మానిని॥

౫ కాచియు వేదములన్, గిరి మోచి, యఖండిత దంష్ట్ర భరించిధరన్
ఖేచరవైరిని జీల్చి, బలిన్ దొలగించి, యడంచి ఖలాధిపులన్
ఏచి దశాస్యు వధించి, హలాయుధ మెత్తియు, నించి కృపాజలధిన్
తోలిచెదు మూర్ఛల మ్లేచ్ఛుల, నీ దశరూపుల కృష్ణ! నతుల్ గొనుమీ

ధ్రు॥ శ్రితకమలా కుచ మండల! ధృత కుండల! హే
కలిత లలిత వనమాల! జయ జయదేవ! హరే!

1. దినమణి మండల మండన! భవ ఖండన! హే
మునిజన మానస హంస! జయ జయదేవ! హరే!

2. కాళియ విషధర భంజన! జన రంజన! హే
యదుకుల నళిన దినేశ! జయ జయదేవ! హరే!

3. మధు ముర నరక వినాశన! గరుడాసన! హే
సురకులకేళి నిదాన! జయ జయదేవ! హరే!

4. అమల కమల దళ లోచన! భవ మోచన! హే
త్రిభువన భవన నిదాన! జయ జయదేవ! హరే!

5. జనకసుతాకుచభూషణ! జిత దూషణ! హే
సమర శమిత దశకంఠ! జయ జయదేవ! హరే!

6. అభినవజలధర సుందర! ధృతమందర! హే
శ్రీ ముఖ చంద్ర చకోర! జయ జయదేవ! హరే!

7. తవ చరణే ప్రణతా వయ మితి భావయ
కురు కుశలం ప్రణతేషు, జయ జయదేవ! హరే!

8. శ్రీ జయదేవ కవే రిదమ్ కురుతే ముదమ్!
ఉజ్జ్వలమంగళగీతమ్ జయ జయదేవ! హరే!

౬ శ్లో॥ పద్మా పయోధర తటీ పరిరంభ లగ్న
కాశ్మీర ముద్రిత మురో మధుసూదనస్య
వ్యక్తానురాగ మివఖేల దనంగ ఖేద
స్వేదాంబు పూర మనుపూరయతు ప్రియం వః.

౭ శ్లో॥ వృష్టివ్యాకుల గోకులా ఽవనరసాదుద్ధృత్య గోవర్ధనం
బిభ్ర ద్వల్లవ వల్లభాభి రధికానందాచ్చిరం చుంబితః.
దర్పేణేవ తదర్పితాధర తటీ సిందూర ముద్రాంకితో
బాహుర్గోపతనో స్తనోతు భవతాం శ్రేయాంసి కంసద్విషః.

ప. సిరిమేని నును సొంపులానితి, వనమాలపూనితి ! ఆహా !
వరమకరకుండలము లూనితి, జే, జయ, దేవ ! హరీ !

1. ఇనుని మండలినుండు సొంపుగా ! కర్మ తెగింపగా ! ఆహా !
మునిమానసపు హంస పెంపుగా ! జే, జయ, దేవ హరీ !

2 యదువంశనలినముల కినుడవై జనరంజనుడవై ! ఆహా !
అదిమితి కాళీయు ఘనుడవై ! జే, జయ, దేవ ! హరీ !

3. సురలు తోషింపగా మించితి ! గరుడు నారోహించితి ! ఆహా!
ముర మధు నరకులఁ ద్రుంచితి ! జే, జయ, దేవ ! హరీ !

4. సొగసౌ తామరకండ్లమించెదు ! జన్మమాన్పెదు ! ఆహా !
జగములు మూడు నిర్మించెదు ! జే, జయ, దేవ ! హరీ !

5. జనకజ చనవులనేలితి ! దూషణు దోలితి ! ఆహా !
అని రావణు నడంపఁజాలితి ! జే, జయ, దేవ ! హరీ !

6. సరియాదు తొలిమబ్బుతోరమై ; గిరికాధారమై ! ఆహా !
సిరిమోము శశికి చకోరమై ! జే, జయ, దేవ ! హరీ !

7. నీకాళ్ళకేమ్రొక్కుచుంటిమి ! ఎంచుమంటిమి ! ఆహా !
చేకూర్చు శుభములనంటిమి ! జే, జయ, దేవ ! హరీ !

8. నయమైన పాటయై యొప్పగా ! నీకు మెప్పుగా ! ఆహా !
జయదేవకవి దీనిఁ జెప్పగా ! జే, జయ, దేవ ! హరీ !

౬. గీ. శ్రీ సమాశ్లేషలగ్న కాశ్మీర రజము
వ్యక్తమా ననురాగమో రక్తినించె,
క్రొంజెమట కేళిలో నెలకొన్న శ్రీశు
కమ్ర వక్షము శుభదమౌగాక మాకు.

౭. ఉ. వెల్లువడిందు గోకులము వేడినఁగావగ గట్టునెత్తగా
నుల్లసమాన గోపసుత లొద్దిక ముద్దిడి మేలిమెచ్చు సం
ధిల్లగ వీరముద్రలుగ దిద్దిరొ నాఁడగి కుంకుమంబు వ
ర్ధిల్లెడు కంసమర్దనుని దిట్టపు బాహువు మిమ్ము నోముతన్.



కథారంభః.

౮. శ్లో॥ వసంతే వాసంతీ కుసుమ సుకుమారై రవయవైః
భ్రమంతీం కాంతారే బహువిహిత కృష్ణానుసరణాం
అమందం కందర్పజ్వరజనిత చింతాకులతయా
వలద్బాధాం రాధాం సరస మిద మూచే సహచరీ.

శ్రీ గీతగోవిందమ్—ప్రథమస్సర్గః—తృతీయాష్టపదీ—వసంత రాగః.

ధ్రువమ్॥ విహరతి హరి రిహ సరస వసంతే
నృత్యతి యువతిజనేన సమం - సఖి ! విరహిజనస్య దురంతే.

1. లలిత లవంగ లతా పరిశీలన కోమల మలయ సమీరే
మధుకర నికర కరంబిత కోకిల కూజిత కుంజ కుటీరే.



క థా రం భ ము.

౮. ఉ. రమ్య వసంతకాలమున రాధ సుమంబుల సౌకుమార్యమున్
సామ్యముమేనునించె, వని సంచరణమ్మునఁ గృష్ణుఁ గానకే
స్వామ్యనురాగ చిత్తమున చాలతపించుటగాంచి యామెతో
సౌమ్యత నిట్లు పల్కె సరసంబుగ నెచ్చెలియింపు పెంపగన్

౩వ అష్టపది—మాధవోత్సవకమలాకరము.

ప॥ విరహులు గాసిలు సరస వసంతమే
హరి తరుణులతో సలుపు నృత్యమే అతి రసవంతమే.

1. లీలగ చల్లనిగాలి లవంగపు ♦ లేత లతలఁ గయినేయన్
మేలగు పొదరిండ్లం దళి సందడి ♦ మించ కోకిలలు కూయన్

2. ఉన్మద మదన మనోరథ పథిక వధూజన జనిత విలాపే
అళికుల సంకుల కుసుమ సమూహా నిరాకుల వకుళ కలాపే.

3. మృగమదసౌరభ రభస వశంవద నవదళ మాల తమాలే
యువ జన హృదయ విదారణ మనసిజ నఖరుచి కింశుక జాలే.

4. మదన మహీపతి కనకదండ రుచి కేసర కుసుమ వికాసే
మిళిత శిలీముఖ పాటల పటల కృత స్మరతూణ విలాసే.

5. విగళిత లజ్జిత జగదవలోకన తరుణ కరుణ కృత హాసే
విరహి నికృంతన కుంత ముఖాకృతి కేతకి దంతురితాశే.

6. మాధవికా పరిమళ లలితే నవ మాలతిజాతిసుగంధౌ
మునిమనసామపి మోహనకారిణి తరుణా కారణ బంధౌ.

7. స్ఫుర దతి ముక్త లతా పరిరంభణ ముకుళిత పులకిత చూతే
బృందావన విపినే పరిసర పరిగత యమునాజల పూతే.

8. శ్రీజయదేవ భణిత మిదముదయతి హరిచరణస్మృతిసారమ్
సరస వసంతసమయ వన వర్ణన మనుగత మదన వికారమ్.

౯ శ్లో॥ దర విదళిత మల్లీ వల్లి చంచత్ పరాగ
ప్రకటిత పటవాసై ర్వాసయన్ కాననాని
ఇహహి దహతిచేతః కేతకీ గంధ బంధుః
ప్రసర దసమ బాణ ప్రాణవత్ గంధవాహః॥

౧౦ శ్లో॥ ఉన్మీలన్మధుగంధలుబ్ధ మధుప వ్యాధూత మాతాంకుర
క్రీడత్కోకిల కాకలీ కలకలై రుద్గీర్ణ కర్ణజ్వరాః
నీయంతే పథికైః కథం కథమపి ధ్యానానుధాన క్షణ
ప్రాప్తప్రాణసమా సమాగమరసోల్లాసై రమీవాసరాః॥

౧౧ శ్లో॥ అనేకనారీ పరిరంభసంభ్రమ
స్ఫురన్ మనోహారి విలాస లాలసమ్
మురారి మారా దుపదర్శయంత్యసౌ
సఖీ సమక్షం పునరాహ రాధికామ్॥

2. పొగడలగుములన్ పూల భృంగములు ♦ పొలుపుగఝుంకృతిగొల్పన్
మగువలు వలపున తమ పథికులకై ♦ మదనాలాపము సల్పన్

3. కానుగుటాకుల నునుపంక్తులపై ♦ కస్తురి గంధము మీరన్
జానౌ మోదుగ విరులు యువమతుల ♦ స్మరుని గోళ్ళరుచిఁజీరన్

4. కాముని రాజ్యపు కనక దండములు ♦ గాఁ కేసరులేపారన్
ఆ మరు నమ్ములపొది యన పాదిరు ♦ లలరుల చేరికఁదీరన్.

5. మఱచిరి సిగ్గని జనుల నవ్వినన ♦ కరుణతరు విరులు మించన్
కఱకుటీలపై మొగిళులు దిశలన్ ♦ గాముకులన్ వెఱపించన్

6. వరలు మాధవిక జాజియు మాలతి ♦ పరిమళమున్ దగనించన్
తరుణుల కిదియు నకారణ బంధువు ♦ నెరయు మునుల భ్రమముంచన్

7. గురువిందపులత పెనఁగొన మామిడి ♦ క్రొన్నన పులకల నొందన్
సరసబారు యమునన్ బృందావని ♦ పరమ పావనత చెందన్

8 వరలు వసంతము వర్ణన తరుణీ ♦ వరులకు సమ్మతి కల్గన్
హరిచరణ స్మరణాల జయదేవుని ♦ యమృత మొల్కునుడి వెల్గున్.

౯ గీ. మల్లెతీవెల పుష్పాడి వెల్లివిరిసి తెల్లగ నేత వనమెల్ల నుల్లసిల్లె
వెల్లమొగిలితావులమదితల్లడిల్ల కల్లమరుతోడుగాఁ జల్లెచెల్లగాలి.

౧౦ సీ. మిసిమి తేనెల సోన రసమాను నానతో
జుమ్మంచుఁ దుమ్మెదల్ గ్రమ్ముకొనియె
తూగుమామిడికొమ్మ తొలిచిగుళ్ళకు రేగి
కలకలమ్ములను కోకిలలు మూగె
ఈ వసంత స్వనం బెంతేని వినలేని
పాంథుల కెట్లో రేల్ పవలు గడచె
వలపుకత్తెలకూర్మి తలచియైన వియోగి
బలగ మింతయు నూఱడిలఁగఁజాలె

౧౧ గీ. పలువురతివల కౌగిళ్ళఁ గలసి మెలసి
లాలనుండై మురారి చెలంగుచుండె
దాపునందున్న వారల వైపు చూపి
చెలియ వివరించి రాధతోఁ బలికె మఱల.

ధ్రువమ్॥ హరిరిహ ముగ్ధవధూనికరే ;
విలాసిని విలసతి కేళిపరే

1 చందనచర్చిత నీలకళేబర పీతవసన వనమాలీ
కేళిచలన్మణికుండల మండిత గండయుగ స్మితశాలీ
2 పీనపయోధర భార భరేణ హరిం పరిరభ్య సరాగమ్
గోపవధూ రనుగాయతి కాచిత్ ఉదంచిత పంచమరాగమ్.
3 కాపి విలాస విలోల విలోచన ఖేలన జనిత మనోజమ్
ధ్యాయతి ముగ్ధ వధూరధికమ్ మధుసూదన వదన సరోజమ్.
4 కాపి కపోల తలే మిళితా లపితుం కిమపి శ్రుతిమూలే
కాపి చుచుంబ నితంబవతీ దయితం పులకై రనుకూలే.
5 కేళి కలా కుతుకేనచ కాచి దముం యమునాజలకూలే
మంజుల వంజుల కుంజ గతం విచకర్ష కరేణ దుకూలే.
6 కరతల తాళ తరళ వలయావళి కలిత కలస్వన వంశే
రాస రసే సహ నృత్యపరా హరిణా యువతిః ప్రశశంసే.
7 శ్లిష్యతి కామపి చుంబతి కామపి రమయతి కామపి రామామ్
పశ్యతి సస్మిత చారుతరా మపరా మనుగచ్ఛతి వామామ్.
8 శ్రీజయదేవ భణిత మిద మద్భుత కేశవ కేళిరహస్యమ్
బృందావన విపినే లలితమ్ వితనోతు శుభాని యశస్యమ్.

౧౨ శ్లో॥ విశ్వేషా మనురంజనేన జనయ న్నానంద మిందీవర
శ్రేణీశ్యామల కోమలై రుపనయన్నంగై రనంగోత్సవమ్
స్వచ్ఛందం వ్రజసుందరీభి రభితః ప్రత్యంగ మాలింగితః
శృంగార స్సఖి ! మూర్తిమానివ మధౌ ముగ్ధో హరిః క్రీడతి

ప్రథమ సర్గాంతశ్లోకః.

౧౩ శ్లో॥ నిత్యోత్సంగ వసద్భుజంగ కబళ క్లేశా దివేశాచలమ్
ప్రాలేయ ప్లవనేచ్ఛ యానుసరతి శ్రీఖండ శైలానిలః
కించ స్నిగ్ధరసాలమౌళి ముకుళా న్యాలోక్య హర్షోదయా
దున్మీలంతి కుహూః కుహూరితి కలోత్తాలాః పికానాం గిరః॥

ప॥ లలనలతో నిదె హరి విలసిల్లున్
విలాసిని! కేళిపరున్ గనఁజెల్లున్

1. చందన చర్చితు పీతాంబరు వరు ♦ శ్యామలాంగు వనమాలిన్
సుందరు సస్మితు మణికుండలధరు ♦ సుకపోలున్ గను కేళిన్
2. ప్రాపగు నన్నని కంఠపురాగము ♦ పాటల ప్రేమ చెలంగన్
గోపిక యొక్కతె కృష్ణుని కౌఁగిటఁ ♦ గొని తనువెల్లను పొంగన్
3. మిగుల విలోలత కేళికుతుకమున ♦ మించి కనుల్ తమిఁబెంచన్
ముగుదయొకతె మధుసూదను నెమ్మొగమునుగనుచున్ ధ్యానించున్
4. చెవిలో పల్కఁగ సాకున కృష్ణుని చెక్కిట చెక్కిలి యానన్
ఉవిద యొకతె కూరిమి ముద్దాడెను నొందగ బులకలు మేనన్
5. యమున నీటిదరి ప్రబ్బలిపొదలో ♦ హరిఁగని కరమున వేగన్
తమిమై కేళికి రమ్మని యొక్కతె ♦ దనరి దుకూలము లాగెన్
6. పిల్లనగ్రోవికి యువతుల గాజులు ♦ పెంపుఁగ తాళము చిందన్
మొల్లపు రాస సునృత్యముతో నొకముదిత కృష్ణు నుతిఁబొందెన్
7. ఒకతెను కౌఁగిట నొకతెనుముద్దుల ♦ నొకతెను నెమ్మికఁగూడెన్
ఒకతెను చిఱునగ వొనరఁ గనెను ♦ మఱియొకతె వెనుకఁజనివేడెన్
8. బృందావనమున కృష్ణుఁడు వేడ్కల ♦ ప్రియమున నల్పిన రీతిన్
పొందుగ శ్రీజయదేవుని పల్కఁగ ♦ చెందు శుభంబులు ఖ్యాతిన్

౧౨ మ. లలితంబౌతనమేను కల్వవిరి నీలంపున్ హొయల్ మీఱ, వాం
ఛలుదీరన్ తనువెల్ల గోపికలు స్వేచ్ఛన్ కౌగిటన్ బూన, రం
జిలగా నెల్లరు, మన్మథోత్సవమునన్ శృంగారరూపంబౌనో
చెలియా! స్వామి వసంత ముగ్ధ కవితశ్రీ నించు సేవించవే

1 వ సర్గాంత పద్యములు.

౧౩ మ. అనయంబీయహి చెంతనున్నఁదినునో యంచున్ భయంబొందిచం
దనశైలానిల మీశుపర్వతముమీదన్ మంచులో మున్గగా
జను నౌ నింక రసాలశాఖ ననలన్ సంతోషముప్పొంగ గ
న్గొని యుత్తాలకలస్వనంబు లెనఁగన్ 'కూకూ' యనున్ కోకిలల్

౧౮ శ్లో॥ రాసోల్లాసభరేణ విభ్రమభృతా మాభీర వామభ్రువా
మభ్యర్ణం పరిరభ్య నిర్భర మురః ప్రేమాంధయా రాధయా
"సాధు త్వద్వదనం సుధామయ" మితి వ్యాహృత్య గీతస్తుతి
వ్యాజా దుత్కట చుంబితః స్మితమనోహారీ హరిః పాతు వః॥



శ్రీ గీతగోవిందమ్—ద్వితీయసర్గారంభః,

౧౯ శ్లో॥ విహరతి వనే రాధా సాధారణప్రణయే హరౌ
విగళిత నిజోత్కర్షా దీర్ష్యావశేన గతాన్యతః
క్వచిదపి లతాకుంజే గుంజన్ మధువ్రత మండలీ
ముఖర శిఖరే లీనా దీనాప్యువాచ రహః సఖీమ్.

(పంచమాష్టపదీ కాంభోజీరాగేణ గీయతే)

ధ్రు॥ రాసే హరిమిహవిహితవిలాసమ్ స్మరతిమనో మమకృతపరిహాసమ్

1. సంచల దధర సుధా మధుర ధ్వని ముఖరిత మోహన వంశం
చలిత దృగంచల చంచల మౌళి కపోలవిలోల వతంసమ్.

2. చంద్రిక చారు మయూర శిఖండక మండల వలయిత కేశమ్
ప్రచుర పురందర ధనురనురంజిత మేదుర ముదిర సువేషమ్.

౧౮ శా. రాసోల్లాస మెసంగ రాధ యట సంభ్రాంతాళులన్ జూడకే
యాపన్ కృష్ణుని డాసి ప్రేమ నెద గాఢాలింగ నమ్మాని 'నీ
కౌసామీ! సుధ నిండు మోవి తగుపాటా' నంచు మేలెంచువీ
తౌ సాకున్ గొనిముద్దిడన్ స్మితము చెల్వార శ్రీశుఁ డేలున్ మిమున్.



రెండవసర్గారంభము—అక్లేశ కేశవము.

౧౯ చ. హరియిటు లావనిన్ సమత నంగనలందఱి నేలునంచు, లోఁ
దొరగి ముదంబు నీరసముతోఁ జని వేఱొకచోటఁ దుమ్మెదల్
కెరలగ, రాధ తీవపొద క్రిందను దీనత లీనయౌచు వే
సరి చెలికత్తెతోఁ దన విచారరహస్యము తెల్పి యిట్లనున్.

5 వ అష్టపది—మధురిపురత్నకంఠిక.

ప॥ రాసకేళిలో రంజిలునతడే వాసిగ నను పరిహసించినాడే

1. మోహన మురళీ నాదామృతముల, ముద్దుల యధరమువాడే
స్నేహకటాక్షము లోలవతంసము, సిరమును గదల్చువాడే

2. నెమలి చంద్రకల తురాయి వలయము ♦ నెనరౌ జులపాల్వాడే
కొమరగు నింద్రధనుస్సుల మేఘము ♦ సమమైన దుస్తులవాడే

3. గోప కదంబ నితంబవతీ ముఖ చుంబన లంబిత లోభమ్
బంధుజీవ మధురాధర పల్లవ కలిత దరస్మిత శోభమ్.

4. విపుల పులక భుజ పల్లవ వలయిత వల్లవ యువతి సహస్రమ్
కర చరణోరసి మణిగణ భూషణ కిరణ విభిన్న తమిస్రమ్.

5. జలద పటల చల దిందు వినిందక చందన బిందు లలాటమ్
పీన పయోధర పరిసర మర్దన నిర్దయ హృదయ కవాటమ్

6. మణిమయ మకర మనోహర కుండల మండిత గండ ముదారమ్
పీత వసన మనుగత ముని మనుజ సురాసురవర పరివారమ్.

7. విశద కదంబ తలే మిళితం కలికలుషభయం శమయంతమ్
మామపి కిమపి తరంగ దనంగ దృశా మనసా రమయంతమ్.

8. శ్రీ జయదేవ భణిత మతిసుందర మోహన మధురిపు రూపమ్
హరిచరణ స్మరణం ప్రతి సంప్రతి పుణ్యవతా మనురూపమ్.

౧౬. శ్లో॥ గణయతి గుణగ్రామం భామం భ్రమాదపి నేహతే
వహతి చ పరీతోషం దోషం విముంచతి దూరతః,
యువతిషు వల తృష్ణే కృష్ణే విహారిణి మాం వినా
పునరపి మనో వామం కామం కరోతి కరోమి కిమ్.

శ్రీ గీతగోవిందమ్—ద్వితీయస్సర్గః—షష్టాష్టపది—కమాజిరాగేణగీయతే.

ధృవమ్॥ సఖి హే! కేశిమథన ముదారమ్
రమయ మయా సహ మదన మనోరథ భావితయా సవికారమ్

1. నిభృత నికుంజ గృహం గతయా నిశి రహసి నిలీయ వసంతమ్
చకిత విలోకిత సకలదిశా రతి రభస భరేణ హసంతమ్.

2. ప్రథమ సమాగమ లజ్జితయా పటు చాటు శతైరనుకూలమ్
మృదు మధుర స్మిత భాషితయా శిథిలీకృత జఘన దుకూలమ్

3. తేలైన చిఱునవ్వు నీటామె త్తని మాట ♦ తియ్యనౌ కెమ్మోవివాడే
మోటుగొల్లలగుంపు బోటుల మోములు♦ ముద్దింతొయూసించినాడే

4. పులకల చిగిరించు చేపట్ల నెందఱో ♦ లలనల లాలించువాడే
బలుమేన రత్నభూషలకాంతి చీకట్ల ♦ తొలగించు తేజంబువాడే

5. సొగసైన మబ్బుల శశిమించు గంధపు ♦ చుక్క నుదుట గలవాడే
బిగువౌ పాలిండ్లొరసి బిరుసై కరుణలేని ♦ పెద్దఱొమ్ము మగవాడే

6. మణుల మకరకుండలముల కాంతుల ♦ మూసగు చెక్కులవాడే
ముని జన సురాసురులు సేవింతురు ♦ నును పసిమి వలువవాడే

7. కలిసి కదంబపు నీడ వసించును కలిపాప మడగించువాడే
వలపుపొంగు చూపుల నా మది నెట్లొ యలరగ గై కొనినాడే

8. తన చరణ స్మరణల పుణ్యాల నిడె కను ననురూపమువాడే
నను మోహాన సుందరుడై సుఘటితి గొను జయదేవునివాడే.

౧౬ చ. చెలి! విను వింత! నామనసు చెందదు కోపము, కృష్ణునేరముల్
తలపదు, వానిసొంపులనె తాల్చు మఱెంతయొ సంతసంబుతోఁ
దొలకుచు నన్ను వీడి యలధూర్తలఁ గోరెడి వానిచెంతనే
మెలఁగును, వానిపై మమత మిక్కిలి గూర్చునికే మొనర్తునే.

6వ అష్టపది—అక్లేశ కేశవ మంజరీ తిలకము.

ప॥ ఓ చెలియా! కేశిమథను నుదారున్

అ॥ ప॥ వలపుటాసలనుంటి, కలపు నాలోనిట్లు విలసిల్లు ననురాగసారున్

1. దట్టంపు పొదరిల్లు తనకై చొచ్చిన రేయి ♦ దాగి కన్పడకుండెనే
ఇట్టట్టు జేలనై నేఁజూడ కూరిమి నా ♦ కెదుర నవ్వుచు వచ్చెనే
—నాస్వామి, నా ♦ కెదురనవ్వుచు వచ్చెనే

2. తొలిసిగ్గు నిండునా—తోడ వేడ్కగఁబల్కి ♦ అలరి నన్నలరించెనే
లలితంపు లేనవ్వు-దొలకించునాపై ని—వలువ వదలుగ సర్దెనే
—నాస్వామి, నా ♦ వలువ వదలుగ సర్దెనే

3. కిసలయ శయన నివేశితయా చిర మురసి మమైవ శయానమ్
కృత పరిరంభణ చుంబనయా పరిరభ్య కృతాధరపానమ్.

4. అలస నిమీలిత లోచనయా పులకావలి లలిత కపోలమ్
శ్రమజల సకల కళేబరయా వరమదన మదా దతి లోలమ్

5. కోకిల కలరవ కూజితయా జిత మనసిజ తంత్ర విచారమ్
శ్లథ కుసుమాకుల కుంతలయా నఖలిఖిత ఘన స్తన భారమ్

6. చరణ రణిత మణి నూపురయా పరిపూరిత సురత వితానమ్
ముఖర విశృంఖల మేఖలయా సకచగ్రహ చుంబన దానమ్

7. రతి సుఖసమయ రసాలసయా దరముకుళిత నయన సరోజమ్
నిస్సహ నిపతిత తనులతయా మధుసూదన ముదిత మనోజమ్

8. శ్రీ జయదేవ భణిత మిద మతిశయ మధురిపు నిధువన శీలమ్
సుఖ ముత్కంఠిత గోపవధూ కథితం వితనోతు సలీలమ్

౧౭ శ్లో॥ హస్తస్రస్త విలాస వంశ మనృజు భ్రూవల్లిమద్వల్లవీ
బృందోత్సారి దృగంతవీక్షితమతి స్వేదార్ద్రగండస్థలమ్
మాముద్వీక్ష్య విలజ్జితం స్మిత సుధాముగ్ధాననంకాననే
గోవిందం వ్రజసుందరీపరివృతం పశ్యామి హృష్యామిచ.

౧౮ శ్లో॥ దురాలోక స్తోక స్తబక నవకాశోక లతికా
వికాసః కాసారో పవన పవనోఽయం వ్యథయతి
అపి భ్రామ్యత్ భృంగీ రణిత రమణీయా న ముకుళ
ప్రసూతి శ్చూతానాం సఖి! శిఖరిణీయం సుఖయతి.

3. చిగురుపాన్పుననన్ను-చేర్చి నాచనులందు ♦ శిరముంచి శయనించెనే
బిగికౌగిలించెనే-ప్రీతి ముద్దు గొసంగ ♦ పెదవి చవిగొనఁ బూనెనే
—నాస్వామి, నా ♦ పెదవి చవిఁగొనఁ బూనెనే

4. ముదమెంచి కనులింత-మూసెనే తనచెక్కు ♦ లదరతానుప్పొంగెనే
కొదవుమేనేచెమ్మ-గదురతా నెంతెంతో ♦ ముదమొప్పఁజెలరేగెనే
—నాస్వామి కడు ♦ ముదమొప్పఁ జెలరేగెనే

5. కలరవములు కో-కిలవలెనే పల్కు ♦ లలి ప్రేమ వలను లెంచెనే
తలిరుల కురులున్-గలఁగిన నామే ♦ నలర గోటి కొనలుంచెనే
—నాస్వామి నే♦నలర గోటి కొనలుంచెనే

6. ఘులుఘుల్లుమనినాయం-దెలుమ్రోగ♦పలుతీర్లు దెలిపినాతోఁ గూడెనే
కలఁగ నొడ్డాణంబు-కదలునను కచమూని ♦ కడునొత్తి ముద్దాడెనే
—నాస్వామి నను ♦ కడునొత్తి ముద్దాడెనే

7. కలియుకల్లుముదంబు-గాంచుచుండిననాపై ♦ కనుమూసితానుండెనే
సొలసి మేనున సడలి సుఖనై నేనుపరుండ ♦ కలియుక్రమ్మరఁగోరెనే
—నాస్వామి నను ♦ కలియ క్రిమ్మరఁగోరెనే

8. పరమపావనియౌ గో-పాలనాయికపల్కు ♦ సరసమౌ హరిచరితమే
గురుడౌ శ్రీజయదేవ-వరదుడౌ శ్రీగాథా ♦ వరులీలా సుధాభరితమే
—ఓ! చెలియా ♦ శ్రీవరులీలా సుధాభరితమే

౧౭ శా. జారెన్ పిల్లనగ్రోవి చే సడలి, కన్సైగన్ వ్రజస్త్రీల, న
ట్లోరందోల్గ గన్బొమల్ మెలఁచి యెంతో భీతి లేచెమ్మటల్
గారన్ నన్ గని సిగ్గు చిన్ననగవున్ గన్ మోడ్పు తబ్బిబ్బులన్
తోరంబౌ హరిఁజూడ లోఁగలఁగె సంతోషంబురోషంబునన్

శిఖరిణీ వృత్తము.

౧౮ కనన్ తేనౌ తేఁతౌ విరితతి నశోకంబు లతలున్
ననున్ కేళాకూళిన్ వన పవన సన్నాహ మలఁచెన్
వినన్ మోదింపన్ లే దళుల రవమున్ వింతగ నిఁ కన్
ఘనంబౌ చూతం బీ శిఖరిణి ననల్ గల్గియుఁ బయిన్.

౧౯ శ్లో॥ తిర్యక్కంఠ విలోలమౌళి తరళోత్తంసస్య వంశోచ్చగ
ద్దీప్తిస్థాన కృతావధాన లలనాలక్షై ర్నసంలక్షితాః,
సమ్ముగ్ధే మధుసూదనస్య మధురే రాధాముఖేందౌ సుధా
సారే కందళితా శ్చిరం దదతు వః క్షేమం కటాక్షోర్మయః.



శ్రీ గీతగోవిందమ్—తృతీయసర్గారంభః.

౨౦ శ్లో॥ కంసారి రపి సంసార వాసనాబద్ధ శృంఖలామ్
రాధా మాధాయ హృదయే తత్యాజ వ్రజసుందరీః,

౨౧ శ్లో॥ ఇత స్తత స్తామనుసృత్య రాధికా మనంగబాణవ్రణఖిన్నమానసః
కృతానుతాపస్స కళిందనందినీ తటాంతకుంజే విషసాదమాధవః

సప్తమాష్టపదీ భూపాలరాగేణ గీయతే.

ధ్రువమ్॥ హరిహరి హతాదరతయా సా గతా కుపితేవ

1. మామియం చలితా విలోక్య వృతం వధూనిచయేన
సాపరాధతయా మయాపి నవారితాతిభయేన॥ హరి హరి!

౧౯ ఉ. సొంపుగ వంగు కంఠమును జోకఁగనూగు తురాయి పాగయున్
ఇంపగు వేణుగానరవ మింతులు లక్షలు గ్రోల, నిల్వకే
పెంపగు రాధమోముకళి పేర్మి సుధన్ గొను కృష్ణు సత్కటా
క్షంపు పరంపరల్ మనకు సంతతమున్ శుభకోటిఁ గూర్చుతన్



ఆంధ్రాష్టపది —మూడవసర్గారంభము

౨౦ క. కంసారియింక తొల్లి ప్రశంసన్ దన మదికి దెచ్చి చనె వేతెవతున్
సంసార సార రాధా శంసప్రేమమున గోపసతులకు దవ్వై

౨౧ గీ. అనుతపించుచు, రాధను గన వెదకుచు,
మరునియమ్ముల గాయమౌ మదిఁ దలఁకుచు
నిటునటుఁ జని కాళింది తటముపొదను
నధివసించి మాధవు డిట్లులని తలంచె.

7 వ అష్టపది ముగ్ధమధుసూదన హంసక్రీడనము.

వ॥ అకట ! యాదరింపనై తిని, ఆమె కోపముతోఁజనెన్

1. గోపకాంతలమధ్య నన్ గను ♦ గొంచు సతి చనఁ జూచి
యాపె నావను సాపరాధుడ ♦ నను భయము మదిఁదోఁచి

2. కిం కరిష్యతి కిం వదిష్యతి సా చిరం విరహేణ
కిం ధనేన జనేన కిం మమ జీవితేన గృహేణ

3. చింతయామి తదాననం కుటిలభ్రు కోపభరేణ
శోణపద్మ మివోపరి భ్రమతాకులం భ్రమరేణ

4. తామహం హృది సంగతా మనిశం భృశం రమయామి
కిం వనేఽనుసరామి తా మిహ కిం వృథా విలపామి

5. తన్వి! ఖిన్న మసూయయా హృదయం తవాకలయామి
తన్న వేద్మి కుతో గతాఽసి నతేన తేఽనునయామి

6 దృశ్యసే పురతో గతాగత మేవ మే విదధాసి
కిం పురేవ ససంభ్రమం పరిరంభణం న దదాసి

7. క్షమ్యతా మపరం కదాపి తవేదృశం న కరోమి
దేహి సుందరి! దర్శనం మమ మన్మథేన దునోమి

8. వర్ణితం జయదేవకేన హరే రిదం ప్రవణేన
బిందుబిల్వ సముద్ర సంభవ రోహిణీరమణేన

౨౨ శ్లో॥ హృది బిసలతాహారో నాయం భుజంగమ నాయకః
కువలయదళశ్రేణీ కంఠే న సా గరళద్యుతిః
మలయజ రజో నేదం భస్మ ప్రియారహితే మయి
ప్రహర న హరభ్రాంత్యానంగ క్రుధా కిము ధావసి.

౨౩శ్లో॥ పాణౌమాకురుచూతసాయక మముం మా చాపమారోపయ
క్రీడానిర్జితవిశ్వ! మూర్ఛితజనాఘాతేన కింపౌరుషం
తస్యా ఏవ మృగీదృశో మనసిజ! ప్రేంఖత్ కటాక్షాశుగ
శ్రేణీజర్జరితం మనాగపి మనో నాద్యాపి సంధుక్షతే॥

2. ఏమి పల్కుదునో ? యేమొనర్తునో - యింతి విరహము పాల ?
నామె లేకయె జనము ధనములు - నన్నియును నాకేల ?

3 తుమ్మెదల్ చెలరేగు నెత్తని - తమ్మి లీలగఁ గంది
క్రమ్మెనో ముఖమంగు కోపము - కనుబొమల్ ముడిపొంది

4 నా మనం బెపుడొంది వర్తిలు - నామెతో మనువాడ
నామెకై వని వెదకి కలఁగెద - నేమి వ్యథ యిది చూడ ?

5. ఎందు పోతివో ? కోపమున, మది - యెంత నొచ్చెనో నీకు ?
ఇందువదనా ! వెంట వచ్చెద - నెఱుఁగఁదెల్పవె నాకు

6. చూచినట్లే, డాసినట్లే - తోచెదవు మది నీవు
ఏచకే ! మున్నట్లు కౌగిలి - నిచ్చి నను దయఁ గావు

7. ఎన్నఁ డిట్టిది చేయ దర్శన - మిచ్చి దయ మన్నించు
నన్ను మన్మథుఁడేచు సుందరి ! - నగుమొగముఁ జూపించు

8. అందముగ వర్ణించె నీ కథ - హరిచరణదాసుండు
బిందుబిల్వ సముద్ర భవ శశి - పేరు జయదేవుండు.

౨౨ సీ. ఎదను తామరతూండ్లగుదులహారమె కాని, వర భుజంగమ నాథు నెరవు గాదు
మెడ నల్లకలువపూమడుపునీడయె కాని, గురుకొన్న గరళంపుగుటక గాదు
తనువుపై రజము చందనచర్చయే గాని, పొలుపారు భస్మంపుపూత గాదు
సరస నాప్రియ లేక సగము ప్రుక్కైతె గాని, యర్థాంగితో నుండు హాయి గాదు
తనకు పార్వతిం గూర్పఁగాఁ దలఁచు నీదు, భక్తి గనక కోపించిన వ్యక్తి గాదు
పరుగు లేల? శివభ్రాంతి కిరవు లేదు, మారుఁడా ! నన్ను గుర్తించి మాను వాదు.

౨౩. ఉ. లీలగ లోకముల్ గెలుతువే స్మర ! పౌరుషహానె మూర్ఛకై
సోలు జనంబు నేచ ? శరఘాతము విల్లునఁగూర్చఁబోకు, మా
లోల సులోచనన్ గనక లోఁ గడుస్రుక్కిన నా మనం బిదే
తాలిమి చెంద దిప్పటికి తన్వికటాక్షపుతూపు లోపుచున్.

౨౮ శ్లో॥ భ్రూచాపే నిహితః కటాక్షవిశిఖో నిర్మాతు మర్మవ్యథాం
శ్యామాత్మాకుటిలః కరోతు కబరీభారోఽపి మారోద్యమం
మోహంతావదయంచతన్వితనుతాంబింబాధరోరాగవా
సద్వృత్తః స్తనమండలస్తవ కథం ప్రాణైర్మమ క్రీడతి॥

౨౯ శ్లో॥ భ్రూపల్లవం ధను రపాంగతరంగితాని
బాణాగుణః శ్రవణపాళి రితిస్మరేణ
తస్యా మనంగ జయ జంగమదేవతాయా
మస్త్రాణి నిర్జిత జగంతి కిమర్పితాని॥

౩౦ శ్లో॥ తాని స్పర్శసుఖాని తేచ సరళాః స్నిగ్ధా దృశోర్విభ్రమాః
తద్వక్త్రాంబుజసౌరభం సచ సుధాస్యందీ గిరాం వక్రిమా,
సా బింబాధరమాధురీతి విషయాసంగేఽపి చే న్మానసం
తస్యాం లగ్నసమాధి హంత ! విరహవ్యాధిః కథం వర్ధతే॥

శ్రీ గీతగోవిందమ్ - తృతీయసర్గాంత శ్లోకః.

౩౧ శ్లో॥ కిం విశ్రామ్యసి కృష్ణభోగి భవనే భాండీర భూమీరుహి ?
భ్రాత ! ర్యాహి నదృష్టి గోచరమితస్సానంద నందాస్పదమ్
రాధాయావచనం తదధ్వగముఖా న్నందాంతికే గోపతో
గోవిందస్య జయంతి సాయ మతిథి ప్రాశస్త్యగర్భా గిరః॥

శ్రీ గీతగోవిందమ్ - చతుర్థసర్గారంభః.

౩౨ శ్లో॥ యమునా తీర వానీర నికుంజే మంద మాస్థితమ్
ప్రాహ ప్రేమభరోద్భ్రాంతమ్ మాధవమ్ రాధికాసఖీ॥

అష్టమాష్టపదీ సౌరాష్ట్రిరాగేణ గీయతే.

ధ్రువమ్॥ మాధవ ! మనసిజ విశిఖభయాదివ భావనయా త్వయి లీనా
సా విరహే తవ దీనా కృష్ణ ! సా విరహే తవ దీనా

1. నిందతి చందన మిందు కిరణమను విందతి ఖేద మధీరమ్
వ్యాళనిలయ మిళనేన గరళమివ కలయతి మలయ సమీరమ్

౨౮ సీ. నీకనొప్పులవింట నెగడు చూపులతూపు, లెంచి మర్మముల వేధించ నీవె
నీలమై వక్రమై నెనరైన నీకురు, లురివోసి నామది నూప నీవె
రాగవంతము నీది రమణిబింబాధరం, బతిమోహవార్ధి నన్నణంచ నీవె
సద్వృత్తమెనసియు స్తనమండలం బెట్లొ, యాట నాప్రాణమున్ మీట నీవె

౨౯ గీ. కనొప్పుల విల్లు నారి నీ కర్ణవటిని, తూపులను వాలుఁగనుల నీ చూపులందు
తాజగముఁ గెల్చు నస్త్రాళి దాచ నీవె, మరుని జయదేవ తగ రాధ ! ఔరిగ దీవె.

౩౦ ఉ. ఆ సుధలొలుకు మాటపస నా వదనాంబుజసౌరభంబునం
దా సరళంపుచూపుజిగి, నా రుచిరాధరబింబమాధురిన్
ఆ సుఖమా స్పృగాప్తిని నిరంతరలగ్నసమాధి చెందియున్
వేసట హెచ్చెఁగా విరహవేదన నామది నెట్లొ; యక్కటా !

ఆంధ్రాష్టపది మూడవసర్గాంతపద్యము.

౩౧ ఏలా తాళఁగ ? కృష్ణభోగి కిరవా నీమజ్జిచెట్టే; యదే
మేలా నందుని పాలెమన్న ! కనరో ! మీరేగుఁడీ ! యన్న రా
ధాలీలోక్తుల బాటసార్లు తెలుపన్ తా నందుతోనుండి యం
దాలో నా యతిథిస్తుతుల్ గల హరివ్యంగోక్తి సంజన్ దగెన్.

ఆంధ్రాష్టపది నాల్గవసర్గ ప్రారంభము.

౩౨ క. ఇటు శ్రీకృష్ణుఁడు యమునా, తటి ప్రబ్బలినీడ వేడ్క తలఁగిన మది, మి
క్కుటమైన ప్రేమ నుండగ, నటు కల్లన రాధ చెలియ యరుదెంచి యనున్.

8 వ అష్టపది, హరివల్లభాశోకపల్లవము.

ప॥ కాముని ధాటకు భయపడి నీలో - తా మది లీనత నొందున్
ఆమె విరహమునఁగుందున్; కృష్ణా ! - ఆమె విరహమునఁగుందున్

1. చందనమున్ శశికరమును సైఁచదు - చాన శేల వెతఁ గాంచున్
మందసమీరము పాములనెలవున - చెందు గరళమని యెంచున్.

2. అవిరళ నిపతిత మదన శరాదివ భవదవనాయ విశాలమ్
స్వ హృదయ మర్మణి వర్మ కరోతి సజల నళినీదళజాలమ్॥
3. కుసుమవిశిఖ శరతల్ప మనల్ప విలాస కళా కమనీయమ్
వ్రతమివ తవ పరిరంభ సుఖాయ కరోతి కుసుమ శయనీయమ్
4. వహతిచ వలిత విలోచన జలధర మానన కమల ముదారమ్
విధు మివ వికట విధుంతుద దంత దళన గళితామృతధారమ్
5. విలిఖతి రహసి కురంగమదేన భవంత మసమ శర భూతమ్
ప్రణమతి మకరమధో వినిధాయ కరేచ శరం నవచూతమ్
6. ధ్యాన లయేన పురః పరికల్ప్య భవంత మతీవ దురాపమ్
విలపతి హసతి విషీదతి రోదితి చంచతి ముంచతి తాపమ్
7. ప్రతి పద మిదమపి నిగదతి "మాధవ! తవచరణే పతితాహమ్
త్వయి విముఖే మయి సపది సుధానిధిరపి తనుతే తను దాహమ్"
8. శ్రీజయదేవ భణిత మిద మధికమ్ యది మనసా నటనీయమ్
హరి విరహాకుల వల్లవ యువతి సఖీ వచనం పఠనీయమ్॥

౨ శ్లో॥ ఆవాసో విపినాయతే ప్రియసఖీ మాలాపి జాలాయతే
తాపో నిశ్వసితేన దావ దహన జ్వాలా కలాపాయతే
సాపి త్వత్ విరహేణ హంత! హరిణీరూపాయతే హా! కథమ్
కందర్పోపి యమాయతే విరచయన్ శార్దూలవిక్రీడితమ్॥

నవమాష్టపదీ దేశాఖరీ రాగేణ గీయతే.

ధ్రువమ్॥ రాధికా కృష్ణ! రాధికా
రాధికా తవ విరహే కేశవ!

1. స్తన వినిహితమపి హారముదారమ్
సా మనుతే కృశతనురివ భారమ్
2. సరస మసృణమపి మలయజపంకమ్
పశ్యతి విషమివ వపుషి స శంకమ్
3. శ్వసిత పవన మనుపమ పరిణాహమ్
మదన దహనమివ వహతి సదాహమ్

2. విరివిగ పైఁబడు సుమశరములు మది- వెలయు నినుఁదగులు నంచున్
నెర కవచమువలె తామర రేకుల - నెలఁత హృదయమున నించున్
3. అలరు కలామతి సుమశరములు గల - యంపశయ్య నటకూర్చున్
లలన భవత్పరిరంభము కోరి చ - లంబుగ వ్రతమును దీర్చున్
4. కోరల రాహువు చీరఁగ నమృతము - ధారలొలుకు శశి లీలన్
తీరా మోమున మబ్బుకన్నులను - నీరు నించు నెతఁ దేలన్
5. మగువ చాటుగా కస్తురితో నీ - మన్మథరూపము వ్రాయున్
చిగురుబాణములు మకరవాహనము - చేర్చి నమస్కృతి సేయున్
6. అందని నిను మును ధ్యానలయంబున - నతివ నిల్పుకొని పొంగున్
చెందును తాపము తిరుగును నవ్వును - చింతిలు నెతలోఁ గ్రుంగున్
7. తమి ప్రతి పదమునకను "మాధవ ! పదు-దాన నీ పదముపైనన్
విముఖుఁడ వౌదువా! నాతనుమనముల - వేల్పు సుధానిధి యైనన్
8. హరి విరహము గను రాధిక వలపును - ఆమె చెలి తెలుపు లీలన్
విరళించిన జయదేవుని వాక్కుల - విని కని మదిఁ గొనఁబోలున్

౨౯ శా. ఆవాసంబు నరణ్యమో? చెలులమే యాచుట్టునున్ జాలమో ?
దావాభీలకలాపమో? శ్వసితసంతాపంబు, నీరాధ; కృ
ష్ణా! వేయేల? విరాళిమై హరిణియో? శార్దూలవిక్రీడితం
బావేశించిన మన్మథుండు యముఁడో?హా! యెట్లో! మాధవ్యతల్?

9 వ అష్టపది. స్నిగ్ధమధుసూదన రాసావలయము.

ప॥ రాధికాకృష్ణ! రాధిక రాధ నీ వలపున కేశవ !

1. వనిత చిక్కె నీ - వలపున వినరా
స్తనముల సరులును - పెను బరు వనురా
2. మేనఁ జందనము - మృదుతమ మేరా
పెన నడియు విష - మను తలపేరా
3 తగు పొడ వగునది - తన యూర్పేరా
మగువ కగ్గియగు - మదియం దౌరా

4. దిశిదిశి కిరతి సజల కణ జాలమ్
నయన నళిన మివ విగళిత నాళమ్

5. నయన విషయమపి కిసలయ తల్పమ్
కలయతి విహిత హుతాశన కల్పమ్

6. త్యజతి న పాణితలేన కపోలమ్
బాల శశినమివ సాయ మలోలమ్

7. "హరిరితి హరిరితి" జపతి సకామమ్
విరహ విహిత మరణేవ నికామమ్

8. శ్రీజయదేవ భణిత మితిగీతమ్
సుఖయతు కేశవ పద ముపనీతమ్

౩౦ శ్లో॥ సా రోమాంచతి సీత్కరోతి విలప త్యుత్కంపతే తామ్యతి
ధ్యాయ త్యుద్భ్రమతి ప్రమీలతి పత త్యుద్యాతి మూర్ఛత్యపి,
ఏతావత్యతనుజ్వరే వరతను ర్జీవే న్న కిం తే రసాత్
స్వర్వైద్యప్రతిమ! ప్రసీదసి యది త్యక్తోఽన్యథా హ స్తకః॥

౩౧ శ్లో॥ స్మరాతురాం దైవత వైద్య హృద్య! త్వదంగ సంగామృత మాత్ర సాధ్యామ్,
విముక్త బాధాం కురుషే న రాధాం। ఉపేంద్ర! వజ్రాధిక దారుణోఽసి॥

౩౨ శ్లో॥ కందర్పజ్వర సంజ్వరాకులతనో రాశ్చర్య మస్యా శ్చిరం
చేత శ్చందన చంద్రమః కమలినీ చింతాసు సంతామ్యతి
కింతు క్లాంతివశేన శీతలతరం త్వామేక మేవ ప్రియం
ధ్యాయంతీ రహసి స్థితా కథమపి క్షీణా క్షణం ప్రాణితి॥

33 శ్లో॥ క్షణమపి విరహః పురా న సేహే। నయన నిమీలితఖిన్నయా తయా తే,
శ్వసితి కథ మసౌ రసాలశాఖాం। చిరవిరహేణ విలోక్య పుష్పితాగ్రామ్?

చతుర్థ సర్గాంతశ్లోకః

౩౪ శ్లో॥ సాకూతస్మిత మాకులాకులగళద్ధమ్మిల్ల ముల్లాసిత
భ్రూవల్లీక మలీక దర్శిత భుజామూలోర్ధ్వహ స్తస్తనం
గోపీనాం నిభృతం నిరీక్ష్య గమితాకాంక్ష శ్చిరంచి న్తయన్
అంతర్ముగ్ధమనోహరం హరతు వః క్లేశం నవః కేశవః॥

4. నాళము వీడిన - నలినము వలెరా
సోలును కన్నీ రోలి - దిశలరా
5. కనఁబడు చిగురుల - తనపడకేరా
వనిత యగ్నిమయ - మనుకొను సౌరా
6 నెఱసంజను లే - నెల మునుకలెరా
అఱచెయి వీడని - దా చెక్కిలిరా
7. 'హరి హరి' యనువే - రంగనకేరా
విరహాము పైకొను - తఱి జప నూరా
8. ముదముగ నీ పద - ములకొఱ కౌరా
ఇది జయదేవుని - పదమగులేరా

౩౦ మ పులకించుఙ్ వణఁకుఙ్ దపించుఁగడునూర్పుల్ నించుచింతించుచున్
విలపించుఙ్ భ్రమగాంచు లేచుపడునుద్వేగించు మూర్ఛిల్లు మా
చెలి, నీ పీ యతనుజ్వరం బుడుపఁగా సిద్ధౌషధం బీవు రా
వలె కూర్మిన్ సురవైద్యతేజ! సతిఁ గావన్ వేఱ తీరున్నదే?

౩౧ ఉపేంద్రవజ్రము.

ప్రపూత సేవాత్వర రాధ నీవో,సుపర్వ వైద్యోపమ! చూడరావో?
కృపామృతస్పర్శలు కృష్ణ! లేవో?,ఉపేంద్ర! వజ్రోద్ధతినొందినావో?


౩౨ మ. విను కృష్ణా! విరహార్త, చందనము రేవెల్గున్ సగోజమ్ములన్
మనమం దెంచ నె గోసి చిత్ర మిఁక ప్రేమఙ్ గ్గాంతిచే మూలమే
డనె తా నుండియు శీతలాప్తి భవదిష్టంబైన సంస్పర్శమే
యని జీవంబు లొకింత నిల్పుకొనె దివ్యంబైన మీ సేవకై.

33 పుష్పితాగ్రావృత్తము.

నినుఁ గవకయె తా నిమేషమైనఙ్, కను లటు మూయఁగ కాంత ఖిన్నయౌ, కా
వున చిరమెటులోపు నీ వియోగం, బును, కని మామిడి పుష్పితాగ్రమౌటఙ్.

నాల్గవసర్గాంతపద్యము.

౩౪ చ. తెలివిగఁ గుల్కి పెద్దముడిఁదీయుచు పెన్నెఱిసొంపుఁజూపు మఙ్
కొలఁదిగ వంచికన్బొమల, గుట్టగుసోయగముల్ మృదుత్వముల్
తెలుపఁగఁ జేతు లెత్తు రసధీరల గోపికలఙ్ వరించి, శో
భిలుహరి ముగ్ధమోహనుఁడు పేర్మిని మా వెతలెల్లఁబాపుతన్.



3గి శ్లో॥ "అహమిహ నివసామి యాహి రాధామ్
అనునయ మద్వచనేన చానయేథాః"
ఇతి మధురిపుణా సఖీ నియుక్తా
స్వయ మిదమేత్య పునర్జగాద రాధామ్॥

దశమాష్టపదీ. పంతువరాళి రాగేణ గీయతే.

ధ్రువమ్॥ తవవిరహే వనమాలీ సఖి! సీదతి రాధే!

1. వహతి మలయసమీరే మదన ముపనిధాయ
స్ఫుటతి కుసుమనికరే విరహి హృదయ దళనాయ
2. దహతి శిశిరమయూఖే మరణ మనుకరోతి
పతతి మదన విశిఖే విలపతి వికలతరోఽతి
3 ధ్వనతి మధుపసమూహే శ్రవణ మపిదధాతి
మనసి కలిత విరహే నిశినిశి రుజ ముపయాతి
4. వసతి విపిన వితానే త్యజతి లలితధామ
లుఠతి ధరణి శయనే బహు విలపతి తవనామ
5. రణతి పిక సమవాయే ప్రతిదిశ మనుయాతి
హసతి మనుజ నిచయే విరహ మపలపతి నేతి
6. స్ఫురతి కలరవరావే స్మరతి మణితమేవ
తవ రతిసుఖవిభవే గణయతి సుగుణమతీవ



3౫ గీ "ఇందె నేనుందు నీ వేగి, యేను తనను
వేడు కొఱగించి రాధనుఁ దోడి తెమ్ము"
అనిన మధురిపుచే నాజ్ఞఁ గొనియు చెలియ
తిరిగి తా వచ్చి యామెకుఁ దెలిపె నిట్లు.

10 వ అష్టపది. హరిసముదయ గరుడపదము.

ప॥ తా వలపునఁ గను బాధ। నీ విభుఁడట, చెలి! రాధ!
1. స్మరుని సరసఁ గొంచున్ - చలువగాలి మించున్
విరహుల మది చించున్ - విరులు నెఱిగ వికసించున్
2. మరుశరములు గలంచన్ - మది వికలతఁ గొంచున్
హరి మూర్ఛ వహించున్ - అల శశి కరగించున్
3 అళులు రొదలను జేయన్ - హరి చెవులను మూయున్
వలపున ధృతిఁ బాయున్ - కలఁగు రేయి రేయిన్
4. తన మహలును తొలంగున్ - వనముననె మెలంగున్
వనట ధర మలంగున్ - నిను పిలిచి కడుఁగలంగున్
5. రుతిపికముల సైచన్ - ప్రతిదిశఁ జనఁజూచున్
హితులు నవ్వ యేచన్ - మతి విరహము దాచున్
6. వెలయ కలరవములున్ - వలపు కూజితములన్
దలఁచు నీ రతములన్ - చెలి! నీసుగుణములన్

7. త్వదభిధ శుభదమాసం వదతి నరి శ్రుణోతి
తమపి జపతి సరసం యువతిషు న రతి ముపైతి
8. భణతి కవి జయదేవే విరహ విలసితేన
మనసి రభసవిభవే హరి రుదయతు సుకృతేన

౩౬ శ్లో॥ పూర్వంయత్రసమం త్వయా రతిపతే రాసాదితా స్సిద్ధయః
తస్మిన్నేవ నికుంజ మన్మధమహాతీర్థే పున ర్మాధవః
ధ్యాయంస్త్వా మనిశం జపన్నపి తవైవాలాప మంత్రావళీం
భూయ స్త్వత్కుచ కుంభ నిర్భర పరీరంభామృతం వాంఛతి॥

ఏకాదశాష్టపదీ తోడిరాగేణ గీయతే

ధ్రువమ్॥ ధీరసమీరే యమునాతీరే వసతి వనే వనమాలీ
గోపీ పీన పయోధర మర్దన చంచల కరయుగ శాలీ
1. రతిసుఖసారే గతమభిసారే మదన మనోహర వేశమ్
నకురు నితంబిని గమన విలంబన మనుసర తం హృదయేశమ్
2. నామ సమేతం కృతసంకేతం వాదయతే మృదు వేణుమ్
బహుమనుతే నను తే తనుసంగత పవనచలిత మపి రేణుమ్
3. పతతిపతత్రే విచలతిపత్రే శంకిత భవ దుపయానమ్
రచయతి శయనం సచకిత నయనమ్ పశ్యతి తవ పంధానమ్
4. ముఖరమధీరం త్యజమంజీరం రిపుమివ కేళిషు లోలమ్
చల సఖి! కుంజం సతిమిరపుంజం శీలయ నీలనిచోళమ్
5. ఉరసి మురారే రుపహితహారే ఘనఇవ తరళ బలాకే
తటిదివ పీతే రతివిపరీతే రాజసి సుకృత విపాకే
6. విగళిత వసనం పరిహృతరశనం ఘటయ జఘన మపిధానమ్
కిసలయ శయనే పంకజ నయనే! నిధిమివ హర్ష నిధానమ్
7. హరి రభిమానీ రజని రిదానీ మియ ముపయాతి విరామమ్
కురు మమవచనం సత్వరరచనం పూరయ మధురిపుకామమ్
8. శ్రీజయదేవే కృతహరిసేవే భణతి పరమ రమణీయమ్
ప్రముదిత హృదయం హరి మతిసదయం నమత సుకృతకమనీయమ్

7. నెలంత ! రతి నిరసించెఁ - నీ పేరి నెల వచించుఁ
పలుకు నరుని వించుఁ - వలపున నదె జపించుఁ

8 జయదేవుఁడు పలుకఁ - సరభసనుతిఁ దోలుకఁ
నయసుకృతము లోలుకఁ - దయ హరి మముఁ జిలుకుఁ

3_ శా ఏచోటన్ రతిసిద్ధిఁ బొందె మును సర్వేశుండు నీతోడ తా
నా చెల్వా పొదరిల్లె యిప్పుడును మేఁతా మన్మథక్షేత్ర మం
చాచాతుర్యరహస్యవాక్యము లె మంత్రార్థంబుగా ధ్యానమం
దోచెల్వా ! జపియించు నీచనవులే యుత్కంఠరతం గోరుచున్.

11 వ అష్టపది. సాకాంతుపుండరీకాక్షోత్కంఠామధురము

ప॥ చల్లగాలిలో - జమునదరి వనిలో - సఖి ! వనమాలి దవసునే
గొల్లపడంతుల - కుచసంసేవల - గొను చేదోయి నొనరునే

చ॥ మరుని రీవినే - మంచి తావునే - సరసు ప్రేమ గొననగునే
వరనితంబినీ ! - వలదు జాగు, నీ - వాని వెంట జనఁ దగునే

2 పేరు మ్రోగ నిను - పిలుచును రమ్మను - పిల్లనగ్రోవిని వినవే
గౌరవించు నీ - కాయము సోఁకిన - గాలి రేణువుల; కనవే

3. ఆకు కదలినను - ఈఁక మెదలినను - ఆస నీవె యనుకొనునే
నీకు పాన్పు నిడి - నీకై భయపడి - నీ దారిదెసనె కనునే

4 కేళిని పగదా - ఘోలిక నగదా - ఏల ? యందె ? విడఁగదవే
నీలపుదుప్పటి - దాలిచి చీకటి - నికుంజమునకై పదవే

5 నీలిమబ్బులోఁ - దేలు బలాకలా? - నీసరములు పతియెదనే
కేళిపై మెఱపు - లీలమై నెఱపు - మేల్ ! నీ సుకృతముగదనే

6. చీరె జాఱగా - చెదరఁగా నగలు - చిగురుల శయ్య నెసఁగవే
సారసాక్షి ! నీ - జఘనసన్నిధుల - సంతస మతని కొసఁగవే

7. అతివ ! రాత్రి చను - పతి విసుగొందును - అతనికోర్కెఁదీర్పఁగదే
బతిమాలెదనే - అతిత్వర కదనే - భద్రము నీదగునుగదే

8. హరిసేవాధ్యుని - వరజయదేవుని - నరసి లలిఫణితి వినవే
పరమకృపాళుని - పావనతేజుని - ప్రముదితు మాధవుఁగొనవే

౩౭ శ్లో॥ వికిరతి ముహుః శ్వాసాన్ దిశాః పురో ముహు రీక్షతే
ప్రవిశతి ముహుఃకుంజం గుంజన్ముహు ర్బహు తామ్యతి
రచయతి ముహు శ్శయ్యాం పర్యాకులం ముహు రీక్షతే
మదన కదన క్లాంతః కాంతే! ప్రియ స్తవ వర్తతే॥

౩౮ శ్లో॥ త్వద్వామ్యేనసమం సమగ్ర మధునా తిగ్మాంశు రస్తంగతః
గోవిందస్య మనోరథేనచ సమం ప్రాప్తంతమస్సాన్ద్రతాం
కోకానాం కరుణస్వరేణ సదృశీ దీర్ఘా మదభ్యర్థనా
తన్ముగ్ధే! విఫలం విలంబన మసౌ రమ్యోఽభిసారక్షణః॥

౩౯ శ్లో॥ సా మాం ద్రక్ష్యతి వక్ష్యతిస్మరకథాః ప్రత్యంగ మాలింగనైః
ప్రీతిం యాస్యతి రంస్యతే సఖి! సమాగత్యేతి చింతాకులః
స త్వాం పశ్యతి వేపతే పులకయ త్యానందతి స్విద్యతి
ప్రత్యుద్గచ్ఛతి మూర్ఛతి స్థిరతమః పుంజే నికుంజే స్థితః॥

౪౦ శ్లో॥ ఆశ్లేషా దను చుంబనా దను నఖోల్లేఖా దను స్వాంతజ
ప్రోద్బోధా దను సంభ్రమా దను రతారంభా దనుప్రీతయోః
అన్యార్థంగతయోర్భ్రమాన్మిళితయో స్సంభాషణై ర్జానతోః
దంపత్యో రిహ కోన కోన తమసి వ్రీడావిమిశ్రోరసః॥

౪౧ శ్లో॥ సభయ చకితం విన్యస్యంతీం దృశౌ తిమిరే పథి
ప్రతితరు ముహు స్స్థిత్వా మందం పదాని వితన్వతీమ్
కథమపి రహః ప్రాప్తా మంగై రనంగ తరంగిభి
స్సుముఖి! సుభగః పశ్యన్ స త్వాముపైతు కృతార్థతాం॥

పంచమసర్గసమాప్తశ్లోకః.

౪౨ శ్లో॥ రాధా ముగ్ధ ముఖారవింద మధుపః త్రైలోక్య మౌళిస్థలీ
నేపథ్యోచిత నీలరత్న మవనీ భారావతారాంతకః
స్వచ్ఛందం వ్రజ సుందరీజన మనస్తోష ప్రదోషోదయః
కంస ధ్వంసన ధూమకేతు రవతు త్వాం దేవకీనందనః॥

౩౭ ఉ. మాటికి నిశ్వసించుచును, మాటికి ముందుకు దిక్కు లెంచుచున్
మాటికి పూపొదం జనుచు, మాటికి మిక్కిలి తాప మొందుచున్
మాటికి శయ్యఁ గూర్చుచును, మాటికి నాకులతం గలంగుచున్
బోటిరో! నీ ప్రియుం డెటుల పొందునో మారశరార్తి వింటివే?

౩౮ సీ. చాన! నీ హామ్యతతో నదే సమముగా
న స్తంగతుం డయ్యె నంశుమాలి
రమణి! నీ విభు మనోరథము లన్నిటిరీతి
పీఁకమై మునుకొనె చీఁకటిగమి
చెలి! జక్కవల యెలుంగులలీల పొడవయ్యె
పతికి నిక్కూర్పు నాప్రార్థనంబు
ముగ్ధ! జాగేల? ని మొనయు జవ్వనమ్ము
తగు నాథుసేవకే తత్క్షణంబు

౩౯ గీ. నీవు వత్తువు కాంతువు నెఱ రసోక్తి
నలరి నిండైన కౌఁగిటఁ గలియుదు వని
తలఁచి కలఁగి పొంగి చెమర్చి యలసి సొలసి
విభుఁడు చీఁకటిపొదరింట వేచు! సకియ.


'స్వామిసేవకేగుట కిది మంచితరుణమని చెలి చీఁకటిని ఎంచి రాధతో పల్కుచున్నది)

౪౦ ఉ. ఎందుకు వేఱుగాఁ జనిరో! యిద్ద ఱెఱుంగక చేరి చీఁకటన్
ముందుగఁ గౌఁగిలించి యట ముద్దిడి పైఁబడనాడి యాత్మలన్
చెందినకోర్కెఁ దీర విలసిల్లినపిమ్మట ప్రేమభాష లిం
పొంద నెఱింగి రొండొరుల నొక్కసతీపతు లెట్టి చీఁకటో!

౪౧ తరళవృత్తము. తలఁగు శేణికలీల చీఁకటు దారి పోలిచి చూడవే
చెలి! పదంబుల నల్ల నొక్కొక చెట్టు మున్ నడయాడవే
వలపు టూర్పుల మేనితో నెటూ! వాని సన్నిధి గూడవే
యలరు నిక్కని ధన్యుఁడౌ హరి; యదుగ జాగును వీడవే.

ఐదవసర్గాంతపద్యము. (రాధను ఉమామహేశులు దీవించుట)

౪౨ చ. అల భువనేశు లెల్లరకు నాదల రాజిలు నీలరత్నమై,
కలుషభరంబు బాప భువి కంసవినాశన ధూమకేతువై,
విలసిలు గోపసుందరుల వేడుకకున్ మునిమాపువేళయై,
నెలకొను దేవకీసుతుఁడు నీ మృదులానన పద్మభృంగమై.



౪౩ శ్లో॥ అథ తాం గంతు మశక్తాంచిర మనురక్తాం లతాగృహేదృష్ట్వా
తచ్చరితం గోవిందే మనసిజమందే సఖీ ప్రాహ॥

ద్వాదశాష్టపదీ_శంకరాభరణ రాగేణ గీయతే.

ధ్రువమ్॥ నాథ! హరే! జగన్నాథ! హరే!
సీదతి రాధా వాసగృహే॥

1. పశ్యతి దిశిదిశి రహసి భవంతం
తదధర మధుర మధూని పిబంతం

2. త్వదభిసరణ రభసేన వలంతీ
పతతి పదాని కియంతి చలంతి

3. విహిత విశద బిస కిసలయ వలయా
జీవతి పర మిహ తవ రతికలయా

4. ముహు రవలోకన మండన లీలా
మధురిపు రహ మితి భావన శీలా

5. త్వరిత ముపైతి న కథ మభిసారమ్
హరి రితి వదతి సఖీ మనువారమ్



23 కం. అనుచుఁ జెలి పలికి రాధిక, వనురక్తిఁ జాలసేపు నటఁ బొదరింటన్
గనిపెట్టి యామె రాలే, దని తాఁ జని విరహాపరుని హరిని గనియనున్.

12 వ అష్టపది. ధన్య వైఖంరకుంకుమము.

ప॥ నాథ! హరీ! జగన్నాథ! హరీ! । రాధిక చింతిలు మీపొదరింటన్

1. తన యధరము సుధఁ - గొనఁదగు నిన్నున్
గన చాటుఁగ దిశ - లను మఱి నెన్నున్
2. వెడలును నినుఁ గన - వడి నిట రాగన్
అడుగులు వాల్గిడి - తడఁబడి యాగున్
3. చిగురుల బిసములఁ - జేతుల కతుకున్
తగ నినుఁ గూకనె - తా నిఁక బ్రతుకున్
4. తన కై సేఁతల - తా మఱేఁగాంచున్
తను నిను నొకటిగ - మనసున నెంచున్
5. "ఇర విది గద రా - డేమె! రయమ్మున్
హరి" యని మఱిమఱి - యడుగును మమ్మున్

6. శ్లిష్యతి చుంబతి జలధర కల్పమ్
హరి రుపగత ఇతి తిమిర మనల్పమ్

7. భవతి విలంబిని విగళిత లజ్జా
విలపతి రోదితి వాసకసజ్జా

8 శ్రీజయదేవకవే రిద ముదితమ్
రసికజనం తనుతా మతి ముదితమ్

౪౪ శ్లో॥ విపుల పులకపాలిః స్ఫీత సీత్కార మంత
ర్జనిత జడిమ కాకు వ్యాకులం వ్యాహరంతీ
తవ కితవ! విధత్తేఽమంద కందర్ప చింతాం
రసజలధి నిమగ్నా ధ్యాన లగ్నా మృగాక్షీ॥

౪౫ శ్లో॥ అంగే ష్వాభరణం కరోతి బహుశః పత్రేపి సంచారిణి
ప్రాప్తం త్వాంపరిశంకతే వితనుతే శయ్యాం చిరంధ్యాయతి
ఇత్యాకల్ప వికల్ప తల్పరచనా సంకల్ప లీలాశత
వ్యాసక్తాపి వినా త్వయా వరతను ర్నైషా నిశాం నేష్యతి॥



షష్ఠసర్గాంతశ్లోకః

౪౬ శ్లో॥ సౌందర్యైకనిధే రనంగ లలనా లావణ్య లీలా జుషః
రాధాయా హృదిపల్వలే మనసిజ క్రీడైక రంగస్థలే
రమ్యోరోజ సరోజ ఖేలన రసిత్వా దాత్మనః ఖ్యాపయన్
ధ్యాతు ర్మానసరాజహంసనిభతాం దేయా న్ముకుందో ముదమ్॥

6. నీవు బోలు ఘన - నీలిమ మెచ్చున్
ఈవె వత్తువని - యిరులకు హెచ్చున్

7. చేసెదు జాగని - సిగ్గు దొలంగెన్
వాసకసజ్జిక - వనటఁ గలంగెన్

8. ఇది జయదేవుడు - హితముగఁ గూర్చెన్
ముదమున రసికులు - మదిఁదగఁజేర్చెన్

౭౭ గీ. పుల్కలన్ గంటు; సీత్కృతుల్ పాడముచుంట
జడిమ మది నంటఁ గలతగా నుడివికొంట
రసికవర! కగ్గె మిముఁ గొల్చు రమణి కింట
కనవొ? రసవార్ధి నీ రాధ మునిగియుంట.

౭౮ చ. తనువు నలంకరించుకొని దవ్వున నాకయినన్ చలించినన్
నిను గనినట్లు సంతసిలి నేర్పుగ శయ్యను దీర్చిచూచి నీ
చనవగు లీలలన్ తలను సల్పుచు నిల్పుచు తల్పమెంచుచున్
వనితకు నీవులేని నిశ వశ్యమొకో తరియింప మాధవా?



ఆరవ సర్గాంతపద్యము,

౭౯ చ. చెలువుల కాటపట్టు మరుచేడియ సొంపుల పెంపు రాధికా
లలన ముదంబునం దనియ, లాలన మన్మథనాట్యరంగ సం
స్థలమున కాంత మానసపు సత్సరసిన్ నును మేనితమ్మిపై
విలసిలు రాజహంసమగు వెన్నుడు భక్తముదంబుఁగూర్చుతన్

౪౭ శ్లో॥ అత్రాంతరేచ కులటాకుల వర్త్మపాత
సంజాత పాతకఇవ స్ఫుట లాంఛన శ్రీః
బృందావనాంతర మదీపయ దంశుజాలైః
దిక్సుందరీ వదన చందనబిందు రిందుః॥

౪౮ శ్లో॥ ప్రసరతి శశధరబింబే। విహితవిలంబేచ మాధవే విధురా
విరచిత వివిధవిలాపం। సా పరితాపం చకారోచ్చైః॥

త్రయోదశాష్టపదీ మాళవరాగేణ గీయతే.

ధ్రువమ్॥ యామి హే క మిహ శరణం
సఖీజన వచన వంచితాఽ-హమ్

1. కథితసమయేఽపి హరి రహహ న యయౌ వనం
మమ విఫల మిద మమల రూపమపి యౌవనమ్
2 య దనుగమనాయ నిశి గహనమపి శీలితమ్
తేన మమ హృదయ మిద మసమశర కీలితమ్
3. మమ మరణమేవ వర మతి వితథ కేతనా
కిమిహ విషహామి విరహానల మచేతనా
4. మామహహ విధురయతి మధుర మధుయామినీ
కాపి హరి మనుభవతి కృతసుకృత కామినీ
5. అహహ కలయామి వలయాది మణిభూషణమ్
హరి విరహ దహన వహనేన బహుదూషణమ్
6. కుసుమ సుకుమార తను మతను శరలీలయా
స్రగపి హృదిహంతి మా మతి విషమ శీలయా
7. అహమిహహి నివసామ్మి నవిగణిత వేతసా
స్మరతి మధుసూదనో మామపి న చేతసా
8. హరి చరణ శరణ జయదేవకవి భారతీ
వసతు హృది యువతిరివ కోమల కళావతీ

౪౮ గీ. స్వైరిణుల దారిగట్టు దోషంపుపెట్టు
నడుమఁబొడకట్టు నా పాలకడలి పుట్టు
తనరు తూర్పనుకాంత చందనపుబొట్టు
వెలసె బృందావనిన్ చల్ల వెలుగుపట్టు.

౪౯ క. వెలసె శశి బింబమింకను
సలుపును మాధవుడు రాక జాగని రాధా
లలన పలు పలు తెఱంగుల
వలపు సొలపు తగిలి మిగుల వనట మునింగెన్.

13 వ అష్టపది నాగర నారాయణ రాసావలయము.

ప॥ చెలులనమ్మి మోసపోతినే
యెవ్వారినింక తలచి, శరణటంచు వేడనే॥

1. వత్తునన్న వేళయయ్యె - వనికి తాను రాకపోయె
నిత్తఱి నావయసు సొగసు - లిటుల నిష్ఫలమ్ములాయె
2. ఎవనిఁగలసి తిరుగ నడవి - నింతరేయి వెదకినానొ
నవసె వానివలన మనసు - నాకె నతను తూపు లానొ
3. విరహాకీలి నెటులనోర్తు - విసిగి యెంత కిచట నిలుతు
మరణ మింక నాకు మేలో! - మదినిఁదోచదేమి తలఁతు
4. తియ్యనౌ వసంతరాత్రి - దయ్యమయ్యె నాకు నిచట
తొయ్యలి యదెవత్తో స్వామి - తోడ ధన్య యయ్యె నచట
5. నగలు గిగలు నాకివేల - నాథుఁడెరిగి మెచ్చనపుడు
వెగటుకొల్పె వీనిఁదాల్ప - విభుడు సరసలేక యిపుడు
6. విరులదండ లివియు మరుని - విషమశరములగుట మున్న
తఱచెను సుకుమారమైన - తనువు మనసు గలుగునన్న
7. ఏనిచటే నుంటి నతని - నెంచి యెంచి వనము పొంత
తాను కరుణతోడనన్న - తలపడమ్మ! మదిని సుంత
8. కోమలంపు కళల గన్య - గురుమనోనివాసమాన్య
స్వామి శరణుపొందు ధన్య - జయదేవుకవిత్వకన్య

—చెలులనమ్మి మోసపోతినే!

౪౯ శ్లో॥ తత్ కిం కామపి కామినీ మభిసృతః కింవా కళాకేళిభిః
బద్ధో బంధుభి రంధ కారిణి వనాభ్యర్ణే కి ముద్భ్రామ్యతి
కాంతః క్లాంతమనా మనాగపి పథి ప్రస్థాతు మేవాక్షమః
సంకేతీకృత మంజువంజుళ లతాకుంజేపి యన్నాగతః॥

౫౦ శ్లో॥ అథాగతాం మాధవమంతరేణ
సఖీ మియం వీక్ష్య విషాదమూకాం
విశంకమానా రమితం కయాపి
జనార్దనం దృష్ట్వ దేతదాహ॥

చతుర్దశాష్టపదీ - వసంతరాగః

ధ్రువమ్॥ కాపి మధురిపుణా
విలసతి యువతి రత్యధికగుణా॥

1. స్మర సమరోచిత విరచిత వేశా
గళిత కుసుమ దర విలులిత కేశా
2. హరి పరిరంభణ వలిత వికారా
కుచ కలశోపరి తరళిత హారా
3. విచలదలక లలితానన చంద్రా
త దధర పాన రభస కృత తంద్రా
4. చంచల కుండల లలిత కపోలా
ముఖరిత రశన జఘన గతిలోలా
5. దయిత విలోకిత లజ్జిత హసితా
బహువిధ కూజిత రతిరస రసితా
6. విపుల పులక పృథు వేపథు భంగా
శ్వసిత నిమీలిత వికస దనంగా
7. శ్రమజల కణభర సుభగ శరీరా
పరిపతి తోరసి రతిరణ ధీరా
8. శ్రీ జయదేవ భణిత హరిరమితమ్
కలి కలుషం జనయతు పరిశమితమ్

కవిరాజ విరాజితవృత్తము.

౮౯ ఎనయు విలాసిని మాయల కామిని యెవ్వత సామిని లోఁగొనెనో?
ఘనులు కళాభిమతుల్ హితులై యరికట్టగఁ తాళ "సరే" యనెనో?
వనమున చీకట గ్రుమ్మరి డస్సి యవశ్యత మార్గముకై కనెనో?
యనువగు ప్రబ్బలితీవ నికుంజ మిదానసనె, రాదెటులన్ జనెనో?

౯౦ గీ. అపుడు కృష్ణసన్నిధి కేగినట్టి చెలియ
మఱలి, పల్కఁ శంకింపగా వెఱచి రాధ
స్వామి వేఱొక కాంతకు సక్తుడనుచుఁ
దలచి, యాస్థితిఁగనినట్లు పలుకునిట్లు.

14 వ అష్టపది. హరిరమిత చంపక శేఖరము.

ప॥ మించునదేవతో
మంచిది వకుచుని మాధవుతో

1. బారు నెఱికురుల జారెడు పూలే
వారి తీరు మరు - పోరికి పీలే

2. కౌగిట హరిగల - కామిని నిండే
ఊగు సరుల తను - వొనరుట మెండే

3. మోము శశికి తగి - మూగు నలకలే
సామి పెదవిగొను - సతి యలయికలే

4. కలఁగు రశనమున - విలసిలు మేనే
తొలఁకు కపోలము - ముద్దులతోనే

5. కలయునతని గనఁ - దొలఁకెడు సిగ్గే
కలయిక నవ్వుల - పలుకుల నిగ్గే

6. కలగొను పులకల - కంపముసొంపే
అలసిన కన్నుల - మలపినపెంపే

7. చిఱు చెమటలు గల - సరసపు తనువే
హరిపయి నొరగిన - యంగన చనవే

8. కలి కలుష మడచు - ఘన కీర్తనమే
అల జయదేవుని - హరి వర్తనమే

గీ౧ శ్లో॥ విరహ పాండు మురారి ముఖాంబుజ
ద్యుతి రయం తిరయన్నపి వేదనామ్
విధురతీవ తనోతి మనోభువః
సుహృదయే హృదయే మదనవ్యథామ్॥

పంచదశాష్టపదీ ఘూర్జరీరాగః

ధ్రువమ్॥ రమతే యమునా పులినవనే
విజయీ మురారి రధునా॥

1. సముదిత మదనే రమణీవదనే చుంబన వలితాధరే
మృగమదతిలకం లిఖతి సపులకం మృగమివ రజనీకరే
2. ఘనచయ రుచిరే రచయతి చికురే తరళిత తరుణాననే
కురవక కుసుమం చపలాసుషమం రతిపతి మృగకాననే
3. ఘటయతి సుఘనే కుచయుగ గగనే మృగమద రుచి రూషితే
మణిసర మమలం తారకపటలం నఖపదశశి భూషితే
4. జితబిసశకలే మృదుభుజయుగనే కరతల నళినీదళే
మరకతవలయం మధుకర నిచయం వితరతి హిమశీతలే॥
5. రతిగృహజఘనే విపులాపఘనే మనసిజ కనకాసనే
మణిమయరశనం తోరణహాసనం వికిరతి కృతవాసనే॥
6. చరణకిసలయే కమలానిలయే నఖమణి గణపూజితే
బహిరపవరణం యావకభరణం జనయతి హృదియోజితే॥
7. ధ్యాయతిసదృశం కామపి సుదృశం ఖల హలధర సోదరే
కి మఫల మవశం చిరమిహ విరసం వద సఖి! విటపోదరే
8. ఇహ రసభణనే కృత హరి గుణనే మధురిపు పదసేవకే
కలియుగచరితం నవసతు దురితం కవినృప జయదేవకే

గీ౨ శ్లో॥ నాయాతస్సఖి! నిర్దయో యది శఠ స్త్వం దూతి కిందూయసే
స్వచ్ఛందం బహువల్లభ స్సరమతే కిం తత్ర తే దూషణమ్
పశ్యాద్య ప్రియసంగమాయ దయితస్యా కృష్యమాణంగుణైః
ఉత్కంఠార్తి భరాదివ స్ఫుటదిదం చేతస్స్వయం యాస్యతి

౫౧ గీ॥ వలపు తెలుపు కృష్ణ ముఖాబ్జ కల వహించు
శశి వెతం బాపి నా కింత శాంతి నించు
స్మరహితుడ, మామ, నని యేమొ? సాఁకుఁ గొంచు
ప్రేమ వాంఛ నా హృదయంపు సీమఁ బెంచు

15 వ అష్టపది హరిరసమన్మథతిలకము.

ప॥ యమున దరి యిసుక నాశౌరి
తనిఁగొల్చు నెవతకో మీాఱి॥

1. వలపు లెనయనే–లలిముద్దులనే–చెలియధరముఁగొను లీలగన్
పులక లొదవనే - తిలకము నిడునే - యలశశిజంకను బోలగన్
2 కెరలు మొగమునే-మరుమృగవనినే-తరుణికురులఁ గడునమ్మికన్
నెఱిమొగిళులనే-మెఱుపు తెఱగునే-కురవక సుమ మిడు నెమ్మికన్
3. గగనములోనే-గలచుక్కలనే-తగుశశిపొంకము మించనే
మృగమదమునసే-బిగిచనుగవనే-నెగడుమణుల నఖముంచునే
4. కొదమకాడలన్-ఒదవు దళములన్-మెదుగు నళులగుమి వోలెనే
మృదు శాహువులన్-ముదితకరములన్ - పొదువు పచ్చపోచీలనే
5. రతిగృహమునసే-సతనుపీఠినే - రత్నతోరణము పోలెనే
సతిచేలమునే - జఘన భరమునే - సరదు మణుల మొలనూలునే
6. మణులు నఖములే-నసల సొంపులే - తను పసుపుంచుట పూజలే
వనిత పదములే - ననుసిరి దొనలే - తన యెద మోపుటలే, బలే!
7. అలరు కనులదే, లలన సొగసుదే - హలధరు సోదరు పాలిదే
ఫలమిఁక యేదే - పలవినఁగలదే - చెలి! పొదనుండుట పోలదే
8. హరిపదపరుఁడే - సరసవచనుఁడే - హరిగుణసేవాభావుఁడే
దురితహరణుఁడే - గురుకవివరుఁడే - విరచించెను జయదేవుఁడే

మత్తకోకిల

౫౨ ఏమె? దూతిక! శౌరి నిర్దయు డేల రాడని యెంతువా?
లేమ లెందఱ నేలు స్వేచ్ఛను లేని నిందల నింతువా?
నామదిన్ గొను సద్గుణాఢ్యుడు నాథుడౌట దలంతువా?
స్వామి కైచను, నా ర్తి ప్రీతియు, చాన! నామది; కాంతువా!

షోడశాష్టపదీ· వరాళీరాగేణ గీయతే.

ధ్రువమ్॥ యా రమితా వనమాలినా-సఖి! యా రమితా వనమాలినా

1. అనిల తరల కువలయ నయనేన
తపతి న సా కిసలయ శయనేన
2. వికసిత సరసిజ లలిత ముఖేన
స్ఫుటతి న సా మనసిజ విశిఖేన
3. అమృత మధుర మృదుతర వచనేన
జ్వలతి న సా మలయజ పవనేన
4. స్థలజలరుహ రుచి కర చరణేన
లుఠతి న సా హిమకరకిరణేన
5. సజల జలద సముదయ రుచిరేణ
దళతి న సా హృది విరహ భరేణ
6. కనకనికష రుచి శుచి వసనేన
శ్వసితి న సా పరిజన హసనేన
7. సకల భువన జన వర తరుణేన
వహతి న సా రుజ మతికరుణేన
8. శ్రీజయదేవ భణిత వచనేన
ప్రవిశతు హరిరపి హృదయ మనేన

౫౩ శ్లో॥ మనోభవానందన! చందనానిల! । ప్రసీద రే దక్షిణ! ముంచ వామతామ్
క్షణం జగత్ప్రాణ! నిధాయ మాధవం । పురో మమ ప్రాణహరో భవిష్యసి॥

౫౪ శ్లో॥ రిపురివ సఖీసంవాసోఽ-యం శిఖీవ హిమానిలో
విషమివ సుధారశ్మిర్యస్మిన్ దునోతి మనోగతే
హృదయ మదయే తస్మిన్నేవం పున ర్వలతే బలాత్
కువలయదృశాం వామః కామో నికామ నిరంకుశః॥

౫౫ శ్లో॥ బాధాం విధేహి మలయానిల! పంచబాణ!
ప్రాణాన్ గృహాణ న పున ర్గృహ మాశ్రయిష్యే
కిం తే కృతాంతభగిని! క్షమయా తరంగైః
అంగాని సించ మమ శామ్యతు దేహదాహః॥

16 వ అష్టపది. నారాయణమదనాయాసము.

ప॥ ఆమే గొనె వనమాలినే, చెలి !
ఆమె నావలెనె యార్తి సోలునే

1. తొనకు నును కలువకచులవానినే
కనునది శయ్యను - ననల వనరునే

2. విరితమ్మి మొగము వెలయువానినే
అరయునది మరుని శరము వెఱచునే

3. అమృతపుతియ్యని యామతి వినునే
కమలునె చల్లని గాలిలో తనే

4. మృదువులగు నతని పదకరములనే
యదిగొనె వెన్నెల నడలి వ్రీలునే

5. నెఱికరి మబ్బుల నెనరువానినే
మఱిగె నది విరహామెఱిగి యవియునే

6. తలిరు మెఱుగు మేల్ వలువవానినే
గలయది మీనవ్వులకు సైచునే

7. అన్నిలోకముల నందగానినే
కొన్నది దీనతగొని చింతిలునే

8. వర జయదేవుని సరస రచననే
హరి నా మనసున నధివసించునే

౧౩. గీ. చందనానిల! మరునికి సాయమూని, దక్షిణా! వామతను మాని, దయను వాని
నిమసమేని నాముందిడే నిలుపవేని, హంతవిటు జగత్ప్రాణుఁడవైనగాని.

౧౪ చ. మది నెవరుండగాఁ, జెలుల మైత్రియె వైరిగఁ, జల్లగాలియే
యదిశిఖగా, సుధాకిరణుడయ్యు విషంబుగ నేచు; బల్మిమై
హృదయమిదే మొ' యాయదయు నెంచును గ్రమ్మరి,కల్వకంటిపై
మదనుని కెంత యక్రమమొ ? మాపయి నింత నిరంకుశత్వమే ?

౧౫ గీ. ఏచుమా, మలయానిల! యుండికేను, మదన! ప్రాణముల్ గొన్నమ మఱలిపోను;
యమున యముని సోదరివౌను శమముఁ బూను, అలల నను ముంచవే! తాపమాఁపు మేను

౧౯ శ్లో॥ సాంద్రానంద పురందరాది దివిషద్బృందై రమందాదరాత్
ఆనమ్రైర్మకుటేంద్ర నీలమణిభి స్సందర్శి తేందిందిరమ్
స్వచ్ఛందం మకరంద సుందర మిళన్మందాకినీ మేదురం
శ్రీగోవింద పదారవింద మశుభస్కన్దాయ వన్దామహే.



శ్రీ గీతగోవిందమ్ - అష్టమసర్గారంభః.

౧౭ శ్లో॥ అథ కథమపి యామినీం వినీయ, స్మరశర జర్జరితాపి సా ప్రభాతే
అనునయ వచనం వదంత మగ్రే, ప్రణతమపి ప్రియ మాహ సాభ్యసూయమ్॥

సప్తదశాష్టపదీ. భైరవిరాగేణ గీయతే.

ధ్రువమ్॥ యాహి మాధవ! యాహి కేశవ! మావద కైతవవాదం
తా మనుసర సరసీరుహలోచన! యా తవ హరతి విషాదమ్

1. రజని జనిత గురు జాగర రాగ కషాయిత మలస నిమేషం
వహతి నయన మనురాగమివ స్ఫుట ముదిత రసాభినివేశమ్
2. కజ్జల మలిన విలోచన చుంబన విరచిత నీలిమరూపం
దశనవసన మరుణం తవ కృష్ణ! తనోతి తనో రనురూపమ్
3. వపు రనుసరతి తవ స్మరసంగర ఖర నఖర క్షతరేఖం
మరకతశకల కలిత కలధౌత లిపేరివ రతి జయలేఖం
4. చరణకమల గళదలక్తసిక్త మిదం తవ హృదయ ముదారం
దర్శయతీవ బహిర్మదనద్రుమ నవకిసలయ పరివారమ్
5. దశనపదం భవ దధరగతం మమ జనయతి చేతసి ఖేదం
కథయతి కథ మధునాపి మయాసహ తవ వపు రేతదభేదమ్॥

ఆంధ్రాష్టపది 7 వ సర్గాంతపద్యము.

౫౬ శా. ఆనందంబెసగం బురందరునితో నానమ్రులౌ దేవతా
న్యానూనాళి సుమాళి నీలమణులే యాలోల భృంగంబులై
తా నైజస్రవశోభ గంగ మకరందంబై యఘస్కందమై
శ్రీనారాయణు పాదమే కమలమై చెల్వొంద సేవించెదన్.



౫౭ గీ. ఇట్లు మరుబారి రాధ శేయెట్లొ గడపి
మూసి కనువిప్ప ప్రొద్దునేముందు వెలసి
యిచ్చకములైన మచ్చిక మెచ్చు లెసయ
మ్రొక్కు ప్రియుఁగాంచి యిటు కోపమునను బల్కె.

17 వ అష్టపది. లక్ష్మీపతి రత్నావళి.

ప॥ పోరా! మాధవా!-పోరా! కేశవా!-పో! నీ వట్టిమాటలేలా
చేరఁజనుము దాని-శ్రీకృష్ణ! అదియె నీ - చింతదీర్పఁగల్గు చాలా
1. చెప్పరా కనులెఱ్ఱ-నెరలనిండిన వేమి?-చెలిసొంపుగనుట వేసరెనా
ఱెప్పవాలగఁజొచ్చె-రేయి నిద్దుర లేదో?-గొప్పసంతసము చేకురెనా
2. నీటా నీ కెంబెదవి-నీలంబుగా మాఱె-నీమోవునకు సరిపోయె
కాటుకగలదాని-కనులముద్దాడితివో?-కడులెస్స! చూడసొంపాయె
3. పచ్చలఫలకాన-బంగారుగీట్లతో-మెచ్చి జయపత్ర మద్దినదా
మచ్చిక రతిలేఖ-మగువ సన్ననిగోళ్ళ-మమత నీయెదపై దిద్దినదా
4. తరుణిపాదములందు-దనరులత్తుకనిండి-తగియుండెనిది నీపేరురమా
సరసంపుచిగురులే-విరియంగ మొలకెత్తు చతురుడౌ మరునితరువరమా
5. నీపెదవిపై గాటు-నించె నామదిచింత-నిజమింతదే యోనువినరా
ఈ పట్లనైన మన-కింత భేదము లేక-యిటు లేకమా టీవె కనరా!

6 బహిరివ మలినతరం తవ కృష్ణ మనోఽపి భవిష్యతి నూనం
కథమథ వంచయసే జన మనుగత మసమశర జ్వర దూనమ్
7. భ్రమతి భవా నబలాకబలాయ వనేషు కిమత్ర విచిత్రం
ప్రథయతి పూతని కైవ వధూవధ నిర్దయ బాల చరిత్రమ్
8. శ్రీజయదేవ భణిత రతివంచిత ఖండిత యువతి విలాపం
శృణుత సుధామధురం విబుధా విబుధాలయతోఽపి దురాపమ్

౧౮ శ్లో॥ తవేదం పశ్యంత్యాః ప్రసర దనురాగం బహిరివ
ప్రియా పాదా లక్త చ్ఛురిత మరుణచ్ఛాయహృదయమ్
మమాద్య ప్రఖ్యాత ప్రణయభర భంగేన కితవ!
త్వ దాలోక శ్శోకా దపి కిమపి లజ్జాం జనయతి॥

అష్టమసర్గాంతశ్లోకః

౧౯ శ్లో॥ అంతర్మోహన మౌళిఘూర్ణన చలన్మందార విభ్రంశన
స్తంభాకర్షణ దృష్టిహర్షణ మహామంత్రః కురంగీదృశామ్ ।
దృప్యద్దానవ దూయమాన దివిషద్దుర్వార దుఃఖాపదాం
భ్రంశః కంసరిపో సమర్పయతు వ శ్శ్రేయాంసి వంశీరవః॥



6. వెలినల్పు మెఱయునీ-వింతౌతనువునల్లె–మలినమౌ మదినీకుఁగలదా
అల మన్మథజ్వర-మంది కుందెదునన్ను-నలయింతువిఁకదయవలదా
7. ననుబోటి యబలల-నమలిమ్రింగుట కేగా-వనినుంటివాశ్చర్యమేలా
వినమో పూతననాఁడె-వనితలదయమాలి-వధియించునీకథచాలా
8. రతివంచితాత్మయై-రాధయిటుకోపించె-రమణునిజయదేవుఁడనగా
స్తుతిసేయుబుధులారా!-సురలోకమ్మందైన-నతిదుర్లభంబిది వినఁగా

గీ॥ చ. చెలిపదమందు లత్తుకను జెందుట నెత్తుని నీయురంబుపై
వెలి కనురక్తి చూడఁబడు వేడుక నామదినిండి నీపయిన్
నెలకొనుప్రేమ భంగపడె నేఁడకటా! యిక నిన్నుజూడఁగన్
గలుగు విచార కోపముల కంటెను లజ్జయె మించె వంచకా.

8 వ సర్గాంతపద్యము.

గో॥ సీ. ఆత్మ మోహంబొంది యాభీరవనితలు, తలలూపి నాగాధిపుల తనయలు
చాంచల్యమందియచ్చకుమారికామణుల్ మందారపూజ దేవేందుముఖులు
స్తంభించి దిక్పాల జలజలోచనలును, ఆకర్షణతఁ జిక్కి యప్సరసలు
గడుఁదృప్తినొంచు గంధర్వకాంతలు, హర్షజోత్స్నతిని సిద్ధాంగనలును
గీ. వశ్యలైరి కాంచ, గర్వ దుర్వారులైన । దనుజులొనగూర్చు దేవబాధలనుదీర్చు
కంసరిపు మంద్రమౌ వేణుగానరవము । ఘనత శుభముల నొసగూర్చుగాక మాకు.



౬౦ శ్లో॥ తా మథ మన్మథ ఖిన్నామ్
రతిరస భిన్నాం విషాద సంపన్నామ్,
అనుచింతిత హరిచరితామ్
కలహాంతరితా మువాచ రహస్సఖీ।

అష్టాదశాష్టపది. ఘూర్జరీరాగేణ గీయతే.

ధ్రువమ్॥ మాధవే మాకురు మానిని మానమయే॥

1. హరి రభిసరతి వహతి మధుపవనే
కిమపర మధిక సుఖం సఖి! భవనే
2. తాళ ఫలాదపి గురుమతి సరసమ్
కిము విఫలీకురుషే కుచకలశమ్
3. కతి నకథితమిద మనుపద మచిరమ్
మాపరిహర హరి మతిశయ రుచిరమ్
4. కిమితి విషీదసి రోదిషి వికలా
విహసతి యువతిసభా తవ సకలా
5. మృదు నలినీదళ శీతల శయనే
హరి మవలోకయ సఫలయ నయనే
6. జనయసి మనసి కిమితి గురుఖేదమ్
శృణు మమ వచన మనీహితభేదమ్.
7. హరి రుపయాతు వదతు బహు మధురమ్
కిమితి కరోషి హృదయ మతివిధురమ్
8. శ్రీజయదేవ భణిత మతిలలితమ్
సుఖయతు రసిక జనం హరిచరితమ్

నవమసర్గాంతశ్లోకః.

౬౧ శ్లో॥ స్నిగ్ధే యత్పరుషాసి యత్ప్రణమతి స్తబ్ధాసి యద్రాగిణి
ద్వేషస్థాసి యదున్ముఖే విముఖతాం యాతాసి తస్మిన్ప్రియే
తద్యుక్తం విపరీతకారిణి! తవ శ్రీఖండచర్చా విషం
శీతాంశు స్తపనో హిమం హుతవహః క్రీడాముదో యాతనాః

౬౦ క. వలపువెతఁ గొన్న రాధను
పొలయలుకను గన్నదానిఁ బొగిలెడిదానిన్
తలఁచి హరి నెన్నుదానిని
కలహాంతరితను శమింపగాఁ జెలి పలుకున్.

18 వ అష్టపది [అమంద ముకుందము.

ప॥ మానిని !
మానవె కోపము మాధవుపైనిఁకన్

1. చల్లగాలినే సామివచ్చునే
ఇల్లని చన సుఖమేమి హెచ్చునే
2. సరిసాగసుల నీ గురుకుచములనే
సరసురాల వృథ పరుపగ వలెనే
3. హరి కడు రుచిరుఁడు - తొరఁగగఁ దగదే
తరుచు నామనవి - తన్వి! యిది గదే
4. వెలితిగఁ గడు చిం - తిలు టిది యేలా
చెలు లిది వినిన హా - సింతురు చాలా
5. తామరశయ్యను - ధవు నదె కనవే
కామిని! కన్నులు - గల ఫల మనవే
6. నీయెడ భేదము - నేరను వినవే
న్యాయమె యిటు మఱి - నవయుట; చనవే?
7. హరి యిదె వచ్చును - అనువుగఁ బలుకున్
వెరవక చెందకె - వరమతి కలఁకున్
8. రసికు లలరు శ్రీ - రమణుని కథయే
నసి జయదేవుని - సలలితసుధయే

తరళము. తొమ్మిదవ సర్గాంత పద్యము.

౬౧ సరసుడే కిను కేల? వేడిన చాన! పలక్రిక యుందువా?
హరియె రానెటొ పోదువా? "ప్రియ!" యన్న రోషముఁగందువా?
సరియె వింతగ నింక చందన చర్చనే విషమందువా?
మరి శశిన్ రవి; వేడ్క యాతన; మంచు నిప్పనుకొందువా?



ఉ.౨ శ్లో॥ అత్రాంతరే మసృణ రోషవశా దసీమ
నిశ్వ్యాస నిస్సహ ముఖీం సుముఖీ ముపేత్య
సవ్రీడ మీక్షితసఖీవదనాం దినాంతే
సానంద గద్గదపదం హరి రిత్యువాచ॥

శ్రీ గీతగోవిందమ్ - దశమస్సర్గః - ఏకోనవింశాష్టపదీ. దేశవరాళీ రాగః.

ధ్రువమ్॥ ప్రియే చారుశీలే! ప్రియే చారుశీలే!
ముంచ మయి మాన మనిదానమ్
సపది మదనానలో దహతి మమ మానసం
దేహి ముఖకమల మధుపానమ్॥ ప్రియే॥

1. వదసి యది కించిదపి దంతరుచికౌముదీ
హరతు దర తిమిర మతిఘోరమ్
స్ఫురదధర శీధవే తవ వదనచంద్రమా
రోచయతు లోచన చకోరమ్॥ ప్రియే॥

2. సత్యమేవాసి యుది సుదతి! మయి కోపినీ
దేహి ఖర నఖర శరఘాతమ్
ఘటయ భుజబంధనం జనయ రదఖండనమ్
యేనవా భవతు సుఖజాతమ్॥ ప్రియే॥



౬౨ గీ. నాఁటి సాయంతనము హరి నాతి చెంత
మొనసి కోపంపు నిట్టూర్పు మోము కొంత
సుముఖమై, కాంత నెచ్చెలిం జూచి సుంత
సిగ్గుగొన గాంచి యలరి భాషించె నంత.

19 వ అష్టపది—చతురచతుర్భజరాగరాజచంద్రోద్యోతము.

ప॥ ప్రియా! మంచిదానా! ప్రియా! మంచిదానా!
దయలేని కినుక గొననేల?

అ॥ ప॥ నయమేదె మరునగ్గి నా మనసులోన
దయసేయు మోవిసుధ, చాన! మంచిదానా! ప్రియా!

1 వ చ. చేకూర్చు పలుకుముల చిన్ని వెన్నెలమాట
చీకటులు నా మదిని తొలఁగుఁ
నీ కెంబెదవి తేనె నెమ్మోము శశిగాంచి
నా కనుచకోరములు వెలుఁగుఁ; రాధా! మంచిదానా!

2 చ. నిక్కముగ నాపైని నెలఁతరో! కోపమా?
నీగోట నను గీరరాదే
నొక్కవే నునుపంట - నొత్తవే కౌగింట
నొప్పించు మింకేటి వాదే; రాధా! మంచిదానా!

3. త్వమసి మమ భూషణం త్వమసి మమ జీవనం
త్వమసి మమ భవజలధిరత్నమ్
భవతు భవతీహ మయి ప్రణత మనురోధినీ
తత్ర మమహృదయ మతియత్నమ్॥ ప్రియే॥

4. నీల నళినాభమపి తన్వి! తవ లోచనం
ధారయతి కోకనద రూపమ్
కుసుమశరబాణ భావేనయది రంజయసి
కృష్ణమిద మేత దనురూపమ్॥ ప్రియే॥

5. స్ఫురతు కుచకుంభయో రుపరి మణిమంజరీ
రంజయతు తవ హృదయదేశమ్
రసతు రశనాపి తవ ఘన జఘన మండలే
ఘోషయతు మన్మథ నిదేశమ్॥ ప్రియే॥

6. స్థలకమల గంజనం మమ హృదయ రంజనం
జనిత రతిరంగ పరభాగమ్
భణ మసృణవాణి! కరవాణి చరణద్వయం
సరస సదలక్తక సరాగమ్॥ ప్రియే॥

7. స్మరగరళఖండనం మమశిరసి మండనం
దేహి పదపల్లవ ముదారమ్
జ్వలతి మయి దారుణో మదన కదనానలో
హరతు తదుపాహిత వికారమ్॥ ప్రియే॥

8. ఇతి చటుల చాటు పటు చారు మురవైరిణో
రాధికామధి వచనజాతమ్
జయతు జయదేవ కవిభారతీ భూషితం
మానినీ జన జనిత శాతమ్॥ ప్రియే॥

౬౩ శ్లో॥ పరిహార కృతాతంకే! శంకాం త్వయా సతతం ఘన
స్తనజఘనయాఽఽక్రాంతే స్వాంతే పరానవకాశిని
విశతి వితనో రన్యో ధన్యో నకోపి మమాంతరం
ప్రణయిని! పరీరంభారంభే విధేహి విధేయతామ్॥

3. చ. నా మేల్మినగ లీవె నా ప్రాణ మగు దీవె
నా మనికి-కడలి రతనమ్మా!
నా మ్రొక్కు-లివె గొనుము నామాట దయ వినుము
నాకోర్కి- నీకొఱకె సుమ్మా; రాధా! మంచిదానా!

4. చ. నల్ల కల్వల చెల్వు నన్ దనరు నీ కనుల్
నాతి చెంగల్వలను మించెన్
చెల్లు లే! పూవిల్తు - సెలుగులై యవి యిల్లు
శ్రీకృష్ణు ననురక్తిఁ బెంచెన్, రాధా! మంచిదానా!

5. చ. మొల్లంపుచనుకట్ల ముత్యాలమణిసరుల్
ముగుద! నీ వృష్ఠాంగ తూగున్
ఘల్లుఘలుమను నగలు కాంత! నీ నెమ్మేన
కంతునాటల బాగు మ్రోగున్; రాధా! మంచిదానా!

6. చ. మెట్టతామరఁ బోలి మేలిచనవులఁదేలి
మెలత! నామది నేలి వెలయున్
పెట్టెదను పాదముల పెంపు లత్తుకపూత
ప్రేమఁబలుకు- ము నమృత మొలయున్.

7. చ. తులువ కంతుని విసము గెలుచు పదపల్లవము
లలన! నాతలఁ జేర్పు మింకన్
చెలగి నాలో రేగు వలపుతాపము నాఁగి
యలరు నామది దక్కి-శంకన్; రాధా! మంచిదానా!

8. చ. చతురుడై యతివలను బతిమాలగల శౌరి
సరసముగ నిటు వేడ రాధన్
పతులపై కోపించు సతుల శాంతలఁ జేయు
భవ్య మిది జయదేవు గాథన్; రాధా! మంచిదానా!

ఉ 3 చ. విడువుము సందియం బెటుల వీలగు? నీ నెఱమేనిసోయగం
బెడపక నిండు నామదిని నెవ్వతె కన్యకు చోటుగల్గు? నా
గడుసరి మన్మథుండొకఁడెగా నను నేచగ నిందువాగె? ని
ష్ఫుడెనమఁగౌగిటంబొదువఁబోలు! విధేయుఁడగానె? ప్రేయసీ?

౧౪ శ్లో॥ ముగ్ధే! విధేహి మయి నిర్దయదంతదంశం
దోర్వల్లిబంధ నిబిడ స్తనపీడనాని
చండి! త్వమేవ ముద ముద్వహ పంచబాణ
చండాల కాండదళనా దసవః ప్రయాంతి.


౧౫ శ్లో॥ శశిముఖి! తవ భాతి భంగుర భ్రూః
యువజన మోహ కరాళ కాలసర్పీ
తదుదిత విష భంజనాయ యూనాం
త్వ దధర శీధు సుధైవ సిద్ధమంత్రః॥

౧౬ శ్లో॥ వ్యథయతి వృథా మౌనం తన్వి! ప్రపంచయ పంచమం
తరుణి! మధురాలాపై స్తాపం వినోదయ దృష్టిభిః
సుముఖి! విముఖీభావం తావద్విముంచ నముంచ మాం
స్వయ మతిశయస్నిగ్ధో ముగ్ధే! ప్రియోఽయ ముపస్థితః॥

౧౭ శ్లో॥ బంధూకద్యుతిబాంధవోఽయమధరఃస్నిగ్ధో మధూకచ్ఛవిః
గండశ్చండి! చకాస్తి నీలనళిన శ్రీమోచనం లోచనం
నాసాఽభ్యేతి తిలప్రసూనపదవీం కుందాభదంతి! ప్రియే!
ప్రాయ స్త్వన్ముఖసేవయా విజయతే విశ్వం స పుష్పాయుధః॥

దశమసర్గాంతశ్లోకః.

౧౮ శ్లో॥ దృశౌతవ మదాలసే వదన మిందుమత్యుజ్జ్వలం
గతి ర్జన మనోరమా విధుతరంభ మూరుద్వయం
రతి స్తవ కళావతీ రుచిరచిత్ర రేఖే భ్రువౌ
అహో! విబుధయౌవతం వహసి తన్వి! పృథ్వీగతా॥



౬౪ సీ. ముగ్ధ! కోపమా నను పలు మొనలబట్టి। బాహులతఁ గట్టి, పైకుచభరము నొట్టి
ముష్కరాసమశరముల మొగికిఁ దట్టు; సంతసము నీకు? ప్రాణముల్ సాగనెట్టు

౬౫ గీ. కాంత! తీరైన నీసోగ కన్బొమలివె
నల్లత్రాచులో యనుభ్రాంతి నాకు నించె
ఆ విషము దింప సిద్ధమంత్రౌషధమ్ము
మధురమౌ నీ యధరశీధు సుధయ గాదె.


౬౬ చ. వదలవె తన్వి! మౌనము, నవారణ నీమధురోక్తి నింపవే
కొదయె వినోదదృష్టులకు కోమలి! యీపెడమోమికేటికే!
ముదితరో! నన్నుఁజూడవటె'మోదమునింపవె! ప్రేమదేవివే
సదమలమైనకూర్మి నిదె సన్నిధిఁజేరితి నీప్రియుండనే!

౬౭ చ. చెలి!యధరమ్ము మంకెనమో; చెక్కిలినిగ్గుమధూకమో, కనుల్
లలి నలినీదళమ్ములో, విలాసనునాసిక నువ్వుపువ్వొకో;
కల రదనంపుపంక్తి తెలికాంతులు మొల్లలో! గెల్వనోపడే!
యలరుల విల్తుఁడింక జగమంతయు నీ ముఖసేవచే ప్రియా!

౬౮ పృథ్వీవృత్తము. దశమసర్గాంతపద్యము.

కనుంగవమదాలసన్, సొబగు కన్బొమల్ చిత్రరే
ఖనున్, వదనశోభ యింనమతిఁ గ్రమమౌయానముల్
మనోరమను, రంభనూరువులు, మానినీ! నీ రతుల్
గనన్ దగెఁ గళావతిన్ దివిజ కాంతవే పృథ్విపై.





(చెలులు రాధయు కృష్ణు సన్నిధి కేగుట)

ఉ॥ శ్లో॥ సుచిర మనునయేన ప్రీణయిత్వా మృగాక్షీం
గతవతి కృతవేశే కేశవే కుంజశయ్యామ్
రతి రుచిర విభూషాం దృష్టిమోషే ప్రదోషే
స్ఫురతి నిరవసాదాం కాపి రాధాం జగాద॥

వింశాష్టపదీ. మోహన వసంతరాగేణ గీయతే,

ధ్రువమ్॥ ముగ్ధే! మధుమథనం రాధే! అనుగత మనుసర రాధే!

1. విరచిత చాటువచన రచనం చరణేరచిత ప్రణిపాతమ్
సంప్రతి మంజుళ వంజుల సీమని కేళిశయన మనుయాతమ్
2. ఘన జఘన స్తన భార భరే! దరమంథర చరణ విహారం
ముఖరిత మణిమంజీర ముపేహి విధేహి మరాళనికారమ్
3 శ్రుణు రమణీయతరం తరుణీజన మోహన మధురిపురావమ్
కుసుమశరాసన శాసనవందిని పికనికరే భజ భావమ్
4. అనిల తరళ కిసలయ నికరేణ కరేణ లతా నికురుంబం
ప్రేరణమివ కరభోరు! కరోతి గతింప్రతి ముంచ విలంబమ్
5. స్ఫురిత మనంగ తరంగవశాదివ సూచిత హరి పరిరంభమ్
పృచ్ఛ మనోహర హార విమల జలధార మముం కుచకుంభమ్
6. అధిగత మఖిల సఖీభి రిదం తవ వపురపి రతిరణ సజ్జమ్
చండి! రసిత రశనా రవ డిండిమ మభిసర సరస మలజ్జమ్



తే. గీ. చాల బతిమాల నేణాక్షి శాంత యయ్యె
హరియు సై సేసి పొదరింట నధివసించె
తమకమున రాధ తగునగల్ దాల్చి వెల్వసె
కన్నుచీకటితటి నొకకాంత పలికె.

20 వ అష్టపది. శ్రీహరితాళిరాజి జలధర విలసితము

ప॥ బేలా? రాధా! అరుగవికేలా?
మధు మథనుడు నిను కోరును చాలా!

1. సరసపుమాటల నినుబతిమాలుచు - చరణములంటినవాఁడే
సరియగు వంజుళ కుంజమునన్ దగ - శయనించిన నీవాఁడే
2. స్తన జఘనంబుల భారము సొంపున-చరణ విహారము నించన్
అనువుగ నందెలు ఘల్లన నేగవె - హంసల నడకలఁ మించన్
3. విను రమణీయతరంబయి మోహము-వనిత లెనయు హరిపాటన్
మనసిజునాజ్ఞల చాటును పికములు - కను భావంబీచోటన్
4. గాలిని తూలెడి చిగురు కరంబుల - గడు వడి నిను లత లెల్లన్
లాలన సేయును, పోదగు, వీడుము-జాలము, మది వికసిల్లన్
5. చెలువా సరములె జలధారలునై-వలపులె యలలై మించన్
లలి కుచకుంభము నడుగవె కౌగిట-చెలువుని తమియెటుపెంచన్
6. చతురముగా నిను పతిసేవింపగ - సకియలు తీర్చిరికాదే
పతి నిక డాయుము, రశనమ్రోగగా - పద; వెనుకడుగిడరాదే

7. స్మరశర సుభగ నఖేన సఖీ మవలంబ్య కరేణ సలీలమ్
చల వలయక్వణితై రవబోధయ హరి మపి నిజగతి శీలమ్

8. శ్రీజయదేవ భణిత మధరీకృత హార ముదాసితవామమ్
హరి వినిహిత మనసా మధితిష్ఠతు కంఠతటీ మవిరామమ్

౨౦ శ్లో॥ అక్ష్ణో ర్నిక్షిప దంజనం శ్రవణయో స్తాపింఛ గుచ్ఛావళిం
మూర్ధ్ని శ్యామ సరోజదామ కుచయోః కస్తూరికాపత్రకమ్
ధూర్తానా మభిసార సంభ్రమజుషాం విష్వఙ్నికుంజే సఖి!
ధ్వాంతం నీల నిచోళచారు సుదృశాం ప్రత్యంగ మాలింగతి

౨౧ శ్లో॥ కాశ్మీర గౌర వపుషా మభిసారికాణా। మాబద్ధరేఖ మభితో రుచి మంజరీభిః
ఏతత్ తమాలదళ నీలతమం తమిస్రం। తత్ప్రేమ హేమ నికషోపలతాం తనోతి

శ్రీరాధాకృష్ణకళ్యాణము

కం॥ అంతట కృష్ణుడు కోరగ, కాంతులతో సురలు దివిజకామినులు మునుల్
కాంతలతోడఁ ద్రిమూర్తులు, నంతికమున వెలసి యలరి రతివిభవమునన్.

కం॥ సంకల్పసిద్ధములుగ న, లంకరణము తేర్పడన్ దలంచుచు నజుడున్
శంకరు వనుమతి గోప శ, శాంకుల గోపాంగనల వెసన్ రప్పింపన్.



సీ॥ 'ఏకశిలా' పాళి నేర్చి శక్తులుచేర్ప 'నమరావతీ' శిల్పు లవి యమర్ప
వేల్పు లెల్ల వివాహ 'విజయవాటిక' సేయ, ధనధాన్య కటకముల్ ధనదుఁ డీయ,
రాజమహేంద్రాజ్ఞ రమ్యవేదిక నిల్వ, గోప 'విక్రమసింహ' కోటి గొల్వ
విధి మంత్రతతియందు 'విద్యానగర' సంగ, వరు మనోరథము "వేగి" ర పడంగ

గీ॥ "కొండపల్లె"సూంద్రారతుల్ గూర్చి నెగడ "మోటుపల్లె"గొల్లలుమూగి మురిసి నిగుడ
మునులు "పెనుగొండ"దిగివచ్చి తనరి పొగడ, నలరె రాధికాకృష్ణ "కళ్యాణ"మప్పుడు

7. మరుశరనఖములు మెఱయగ నానుమా కరమును చెలి కరమందుర్
సరసగమనమును కంకణరవళిని హారి మెఱుగన్ జను మించున్

8. ఈ శుభసూక్తులు, మించుచు నెప్పుడు-నింపగు మణుల సరాలర్
శ్రీశుని భక్తుల కంఠములను విల - సిలు జయదేవుని ప్రేమోలర్

౨౦ చ. కనులకుఁ గాటుకెన్, చెవికి గానుగ పూవును పెద్దవ్రేళ్ళుడిన్
ఘనమగు నల్లకల్వలను కస్తురి పత్రికలన్ గుచంబులం
దొనర సమర్చి సంభ్రమము నొంది రహస్యపుచోటికేగు కా
మినుల శరీరమంతటికి మేల్ ముసుగయ్యె నికుంజ మం దిరల్.

౨౧ గీ. గౌరకుంకుమ నభిసారికల తనువుల। నగల కాంతి రేఖలు చుట్టు జిగిని గట్టి
కానుగాకుల నీలిమ గలుగు నిరులు। స్వామి ప్రేమ బంగరునకు సానయయ్యె



కం. స్వీయ ప్రతి మహిమన్ తేజో యుతి సౌమ్యానురూప శోభన్ దివిజ
ధ్యేయుల రాధాకృష్ణుల నాయెడలన్ సిరియు హరియు నభిమానింపన్

సీ. గోపకుల్ గోపికల్ గొప్ప వృత్తముగొన్న నమర లప్సరస లం దందగింప
మునులు పత్నులు భక్తి నెనసి గానము సేయ, దిక్పతుల్ దేవులున్ తీర్లు నెరప
ఇంద్రుండు శశి సర్వ మేర్పరించుట గాంచ, నందుండు సతులతో విందుగూర్ప
శివుడు పార్వతి గూడి చెలఁగి తాండవమాడ, నజుడు వాణియు వీణలంది మీట

గీ. దివిజ మానవ సమరస నవ విలాస రాసమండల విహరణోల్లాస మెసగ
రాధికాకృష్ణ కళ్యాణ రంగలీల, లందు నిహపరానందమ్ము లైక్యమొందె.

శ్రీ రాధాకృష్ణం ప్రణము.

గీ. బ్రాహ్మ్య గాంధర్వ కల్యాణ భవనములను, నగరగా పెండ్లి గోలోక దైవములకు
సలిపి దేవతల్ గోపకుల్ కొలువు గొనగ, గంటు సేవింప ప్రౌఢలు రాధ నంప.

సీ. ఇహలోక నిర్మాణ మెంతదో యని మించి నాగేంద్రభవన మాన్యతల హెచ్చి
గ్రహగోళక నివాసగరిమ కొంచె ముచేసి చంద్రశాలల కళల్ చౌకపరచి
మిహిరగేహప్రభల్ మితిమీఱునని డించి నక్షత్రదామ గణ్యతలదాటి
స్వర్గంపుమేడలు సామాన్య మనిపించి దిక్పతి నిలయాళి తీర్ణమిడి

గీ. భద్రమైన సితద్వీప భంగులరసి, స్వర్గవైకుంఠ గోలోక శరణులెంచి
దేవశిల్పి బృందావని దీర్చినట్టి, దివ్యతమ భవనోపరిభాగమందు.

శ్రీ గీతగోవిందమ్ - ఏకాదశస్సర్గః.

౨౨ శ్లో॥ హారావలీ తరళ కాంచన కాంచి దామ। మంజీర కంకణ మణిద్యుతి దీపితస్య
ద్వారే నికుంజ నిలయస్య హరిం నిరీక్ష్య। వ్రీడావతీ మథ సఖీ మియ మిత్యువాచ॥

శ్రీ గీతగోవిందమ్ - ఏకాదశస్సర్గః - ఏకవింశాష్టపదీ.

ధ్రువమ్॥ ప్రవిశ రాధే! మాధవ సమీప మిహ ప్రవిశ రాధే!
కురు మురారే! మంగళ శతాని కురు మురారే!

1. మంజుతర కుంజతల కేళిసదనే
ఇహ విలస రతి రభస హసిత వదనే!
2. నవ భవ దశోక దళ శయన సారే
ఇహ విలస కుచ కలశ తరళ హారే!
3. కుసుమ చయ రచిత శుచివాస గేహే
ఇహ విలస కుసుమ సుకుమార దేహే!
4. చల మలయ పవన మృదు సురభి శీతే
ఇహ విలస మదన శర నికర భీతే!
5. వితత బహు వల్లి నవ పల్లవ ఘనే
ఇహ విలస పీనకుచకుంభ జఘనే!
6. మధు ముదిత మధుపకుల కలిత రావే
ఇహ విలస కుసుమ శర సరస భావే!



తే. గీ. హారముల కంకణంబుల నలరు నేర్మి
కాంచిపై నందెలను మణుల్ నించు కాంతు
లలరు పొదరింటి వాకిట హరిని గాంచి
సిగ్గుపడు రాధకును మఱి చెలియ పలికె

21 వ అష్టపది. సానంద దామోదర ప్రేమద్రవ పల్లవము (శ్రీకృష్ణసన్నిధి.)

ప॥ చనుము రాధా! మాధవు సమీప మిదె చనుము రాధా!
కను, మురారీ! మంగళశతమ్ములను గొను మురారీ!

1. చెలువైన పొదరింటి - వలపుకోన
వెలయు మిట మోహను రతి - కేరుచునా!
2. పలు నశోకపు ననల - పాన్పైన
వెలయు మిట చనుసరులు - దోలకుదాన!
3. లలి విరులు దనరారు - నెలవులోన
వెలయు మిట తలిరుమే - నొలయుదాన!
4. చలువగాలి సువాస - నలను బూన
వెలయు మిట మరుబారి - కలుకుదాన!
5. కలిసి తీవచిగురులు ఘనశాలూన
వెలయుమిట నెఱమేని కలిమిదాన!
6. తెలిసి యళులి దెక్రోలు తేనెసోన
వెలయుమిట సరిసవా తలపుదాన!

7. మధు తరళ పిక నికర నినద ముఖరే
ఇహ విలస దశన రుచి రుచిర శిఖరే।
8. విహిత పద్మావతీ సుఖ సమాజే
భణతి జయదేవ కవిరాజరాజే

౨౩ శ్లో॥ త్వాం చిత్తేన చిరం వహ న్నయమతిశ్రాంతో భృశం తాపితః
కందర్పేణ చ పాతు మిచ్ఛతి సుధా సంబాధ బింబాధరమ్
అస్యాంకం తదలంకురు క్షణ మిహ భ్రూక్షేప లక్ష్మీ లవ
క్రీతే దాస ఇవోపసేవిత పదాంభోజే కుతః సంభ్రమః॥

౨౪ శ్లో॥ సా ససాధ్వస సానందం। గోవిందే లోల లోచనా
శింజాన మంజు మంజీరం। ప్రవివేశ నివేశనమ్॥

ద్వావింశాష్టపదీ మాళవరాగేణ గీయతే.

ధ్రువమ్॥ హరి మేకరసం చిర మభిలషిత విలాసమ్
సా దదర్శ గురు హర్ష వశంవద వదన మనంగ నివాసమ్

1. రాధా వదన విలోకన వికసిత వివిధ వికార విభంగమ్
జలనిధిమివ విధుమండల దర్శన తరళిత తుంగ తరంగమ్
2. హార మమలతర తార మురసి దధతం పరిరభ్య విదూరం
స్ఫుటతర ఫేన కదంబ కరంబిత మివ యమునా జలపూరమ్
3. శ్యామల మృదుల కళేబర మండల మధిగత గౌర దుకూలమ్
నీలనళిన మివ పీత పరాగ పటలభర వలయిత మూలమ్॥
4. తరళదృగంచల చలన మనోహర వదన జనిత రతిరాగమ్
స్ఫుటకమలోదర ఖేలితఖంజన యుగమివ శరది తడాగమ్
5. వదనకమల పరిశీలనమిళిత మిహిర సమ కుండలశోభమ్
స్మితరుచి రుచిర సముల్లసితాధరపల్లవకృత రతిలోభమ్
6. శశి కిరణ చ్ఛురితోదర జలధర సుందర సకుసుమ కేశమ్
తిమిరోదిత విధుమండల నిర్మల మలయజ తిలక నివేశమ్
7. విపుల పులక భర దంతురితం రతికేళికళాభి రధీరమ్
మణిగణ కిరణ సమూహ సముజ్జ్వల భూషణ సుభగశరీరమ్
8. శ్రీజయదేవ భణిత విభవ ద్విగుణీకృత భూషణభారమ్
ప్రణమత హృది వినిధాయ హరిం సుచిరం సుకృతోదయసారమ్

7. పిలుచును వసంతమని పికము లోన?
వెలయుమిట పలువరుస కలలదాన!
8. కెలన పద్మావతీ లలన తోన
వెలసి జయదేవు డిదె పలుకు చాన!

౭౩ మ. నిను నెంతో మది నెంచి యెంచి శ్రమచే నీ స్వాదుబింబాధరం
బును సేవించు సుధాప్తిఁ గామతపనంబుల్ దీర్ప వాంఛించు నా
థుని యంకమ్ము నలంకరింపుము; సిరుల్ తూఁగాడు కన్బొమ్మలీ
లనె కొన్నావు పదాబ్జదాసు నిఁక బేలా! సంభ్రమంబేలనే?

౭౪ గీ. అంత రాధిక సిగ్గును హర్ష మెనయ, వాల్గనుల మోవు కృష్ణుని వైపుఁ బాపి
ఘల్లుఘల్లని యందెలు కదలి మ్రోయ, కేళి సదనంబులోనిక లీల నరిగె.

22 వ అష్టపది. సానందగోవిందరాగశ్రేణి కుసుమాభరణము.

ప॥ తననే కోరుచు - ననయము వలచినవానిన్
కనె నారాధిక మోమున మోదము - గల మరుసొంపులవానిన్

1. చంద్రునిగని కడు పొంగిన తరగల - జలనిధి పెంపులవానిన్
సాంద్రవిమోహము పెనగొన తనుగని - సంతస మెనసినవానిన్
2 నురుగుల వరుసల యమునాజలముల - కెరటుల పరువమువానిన్
వరలు ముత్తెముల సరములు నెరవుగ - నొరయు చురముగలవానిన్
3. పసిమి పరాగము గ్రమ్మిన నీలపు - సపి కలువలఁదగువానిన్
పసిడిశాల్వ మృదుల శ్యామలరుచు - లెసగు శరీరము వానిన్
4. జతఖంజనముల కమలము గల శర - దృతుసరసి నెఱపువానిన్
వితత దృగంచల రుచిర వదనమున - రతి రాగభరము వానిన్
5 కమలము డాసిన సూర్యులవలె వద - నము కుండలములవానిన్
తమకము వర్ధిలు నును కెంబెదవిని - తగు చిఱునగవులవానిన్
6. నెఱకలమబ్బుల సందులవలె విరు - లలరు కేశములవానిన్
బలుచీకట శశివలె నెన్నుదుటను - మలయజ తిలకమువానిన్
7. కలియఁ దమకమున తనువున మిగులగ-వెలయు పులకములవానిన్
వెలగల మణుల కిరణముల భూషలు - విలసిలు కాయమువానిన్
8. శ్రీ జయదేవ ఫణితి నినుమడియా - చెలువౌ భూషలవానిన్
రాజిలి మ్రొక్కుచు నెన్నుడు మది శ్రీరమణుని శుభుడౌ వానిన్

౭౫ శ్లో॥ అత్రక్రమ్యాపాంగం శ్రవణ పథ పర్యంత గమన
ప్రయాసే నేవాక్ష్ణో స్తరళతర భావం గమితయోః
ఇదానీం రాధాయాః ప్రియతమ సమాలోకసమయే
పపాత స్వేదాంబు ప్రసర ఇవ హర్షాశ్రునికరః॥

ఏకాదశసర్గాంతశ్లోకః.

౭౬ శ్లో॥ భజంత్యా స్తల్పాంతం కృతకపట కండూతి పిహిత
స్మితం యాతే గేహాద్బహి రవహితాళీ పరిజనే
ప్రియాస్యం పశ్యంత్యాః స్మర పరవశాకూతసుభగమ్
సలజ్జా లజ్జాపి వ్యగమ దివ దూరం మృగదృశః



శ్రీ గీతగోవిందమ్ - ద్వాదశసర్గారంభః

౭౭ శ్లో॥ గతవతి సఖీ బృందేఽమందత్రపా భర నిర్భర
స్మర పరవశాకూత స్ఫీత స్మిత స్నపితాధరామ్
సరసమనసం దృష్ట్వా రాధాం ముహుర్నవపల్లవ
ప్రసవ శయనే నిక్షిప్తాక్షీ మువాచ హరిః ప్రియామ్॥

త్రయోవింశాష్టపదీ నాదనామక్రియారాగేణ గీయతే.

ధ్రువమ్॥ క్షణ మధునా నారాయణమ్ అనుగత మనుసర రాధే!

1. కిసలయ శయన తలే కురు కామిని! చరణ నలిన వినివేశం
తవ పద పల్లవ వైరిపరాభవ మిద మనుభవతు సువేశం

౨౫ గీ. చంచలతఁగాంచి కడగంటి చాయ మించి
శ్రవణపథమెంచి యలసట జారుసేమొ
చిఱుచెమట యన హర్షాశ్రు సరణి నించె
ప్రియుని దర్శించు రాధికా నయన మపుడు.

ఏకాదశ సర్గాంతిపద్యము.

౨౬ గీ. సఖులు గది వీడ మెయి రాధ సరదఁ కొనియె
ప్రేమ లుప్పొంగు వరు మోము పేర్మిఁ గనియె
సాకునన్ దాఁచు చిఱునవ్వు శయ్యఁ గనియె
లజ్జతో వల్తె దవ్వగా లజ్జ చనియె.



౨౨ గీ. చెలులు చన సిగ్గు సొంపుల వలపు తీగె
తలిరు లలి నవ్వు పెదవిపై కలలఁ దూగె
సుదతి చిగురు పూ పాన్పునుఁ జూడ సాగె
కాంతు డిటు వేడ హృదయ రాగమ్ము మ్రోగె.

23 వ అష్టపది మధురిపువిద్యాధరలీలము.

ప॥ నారాయణుడను నను త్రుటిగనవే
నారాధా! నిను గోరితి వినవే

1. చిగురులు నీ పదమృదులత మించగ తగవున నోడెను చూవే
తగు పరిభవమా చిగురుల శయ్యను తన్వీ! పాదమిడ రావే

2. కరకమలేన కరోమి చరణ మహ మాగమితాసి విదూరం
క్షణ ముపకురు శయనోపరి మామివ నూపుర మనుగతి శూరమ్
3. వదన సుధానిధి గళిత మమృతమివ రచయ వచన మనుకూలమ్
విరహ మివా పనయామి పయోధర రోధక మురసి దుకూలమ్
4. ప్రియ పరిరంభణ రభస వలితమివ పులకిత మతి దురవాపం
మదురసి కుచ కలశం వినివేశయ శోషయ మనసిజతాపమ్
5. అధర సుధారస ముపనయ భామిని జీవయ జడ మివ దాసం
త్వయి వినిహిత మనసం విరహానల దగ్ధ వపుష మవిలాసమ్
6. శశిముఖి! ముఖరయ మణి రశనా గుణ మనుగుణ కంఠనినాదం
శ్రుతియుగళే పిక రుత వికలే మమ శమయ చిరా దవసాదమ్
7. మామతి విఫల రుషా వికలీకృత మవలోకితు మధునేదం
మీలతి లజ్జితమివ నయనం తవ విరమ విసృజ రతిఖేదమ్
8 శ్రీజయదేవ భణిత మిద మనుపద నిగదిత మధురిపు మోదం
జనయతు రసిక జనేషు మనోరమ రతి రస భావ వినోదమ్

౭౮ శ్లో॥ ప్రత్యూహః పులకాంకురేణ నిబిడాశ్లేషే నిమేషేణచ
క్రీడాకూత విలోకనేఽధర సుధా పానే కథా నర్మభిః
ఆనందాధిగమేన మన్మథ కళా యుద్ధేఽపి యస్మిన్న భూత్
ఉద్భూత స్సతయో ర్బభూవ సురతారంభః ప్రియంభావుకః
౭౯ శ్లో॥ దోర్భ్యాం సంయమితః పయోధరభరేణాపీడితః పాణిజై
రావిద్ధో దశనైః క్షతాధరపుట శ్రోణీతటే నాహతః
హస్తే నానమితః కచేఽధరసుధా స్యందేన సమ్మోహితః
కాంతః కామపితృప్తి మాప తదహో! కామస్య వామాగతిః
౮౦ శ్లో॥ వామాంకే రతికేళి సంకుల రణారంభే తయా సాహస
ప్రాయంకాంత జయాయ కించి దుపరి ప్రారంభి యత్సంభ్రమాత్
నిష్పందా జఘనస్థలీ శిథిలితా దోర్వల్లి రుత్కంపితమ్
వక్షో మీలిత మక్షి పౌరుషరసః స్త్రీణాం కుతస్సిద్ధ్యతి ?


2. దూరము నడచితి పదములఁబట్టెద - తొయ్యాలి! కరమునకీవే
శూరులు తోనరుదెంచిన యందెలు - వీరిని శయ్యకు తేవే
3 మోమను చంద్రుని యమృతము తియ్యని - ముద్దులమాటలవేవే
భామిని! కోరిక దీరగ నెమ్మోయి - పై పైట సరదనీవే
4. కౌగిటమెలఁగుచు పులకలనింపుచు - గడు సొగసునఁదగుదీవే
వేగ కుచకలశముల నిడు నాయెద - నాగును తాపము రావే
5 విరహము వేపగ మఱిమఱి సోలితి - తఱిగెను పెంపుసుమావే
కోరవడుజీవము నిలుపఁగఁదలఁచెదొ - కరుణ నధరసుధనీవే
6. పికముల రొదలను గింగురుపడెగద - ప్రేయసి! నాచెవిచూవే
ఇక ధ్వనియింపుము రశనగజ్జెలను - నింపుగ పలుకుము రావే
7. చేసితి కోపము విఫలుడనైతిని - చెలి! కనుమూయకు చూవే
ఈ సిగ్గేలనె? చాలును, భేదము లెనయగ మునుకొను నీవే
8. సరసులు మెచ్చగ సమరసభావన - జయదేవుండిటు నూవే
హరి కరుణింపగ ప్రతి పదమందును - విరచించెను కను మీవే

౭౮ చ. నెలకొను కౌగిలింతలకు నెమ్మొయిపుల్కలు, ప్రేమపెంపుమా
పులకును తెప్పపాటు, మదిపొంగు సుధాధరపానపూర్తి కిం
పొలయు మృదూక్తులున్, సమరసోన్నత కేళికి పారవశ్యముల్
వెలసె విరామరక్తి రతి వేళల నిద్దఱ కాశుభస్థితిన్.

౭౯ మ. బిగబట్టంబడె చేతులన్, చనవునన్ బీడింపగా గోళ్ళ జీ
రగ పల్గంటుల నించ నోర్చె, ధృతిమీఱన్ మేనిచే నొత్తగా
సిగలాగన్ మఱివంగి ముద్దుగొనె, నీచేష్టల్ తగెన్ భర్తకెం
తగఁగాంతాధర సత్సుధన్ గొనుట, చిత్రమ్ముల్ స్మర ప్రక్రియల్!

౮౦ మ. పతి వామాంకము నాని తా ముదమునన్ పై మించగాఁ గేళి స
మ్మతిమై బూనినతోనె మేను నడలెన్ మత్తిల్లి దోర్వల్లికో
ర్ధృతిపట్టూడెను, కంపమెంతో యుగమొందెన్ జెప్పలున్ వ్రాలె నే
గతిగాఁ బౌరుషసిద్ధియౌ? నబలయున్ గాంక్షించి యత్నించినన్.

౮౧ శ్లో॥ తస్యాః పాటల పాణిజాంకిత మురో నిద్రాకషాయే దృశౌ
నిర్ధౌతోఽధరశోణిమా విలులిత స్రస్త స్రజోమూర్ధజాః
కాంచీదామ దర శ్లథాంచల మితి ప్రాతర్నిఖాతై ర్దృశో
రేభిః కామశరై స్త దద్భుతమభూత్ పత్యుర్మనః కీలితమ్॥



౮౨ శ్లో॥ వ్యాకోశః కేశపాశ స్తరళితమలకైః స్వేగమోక్షౌ కపోలౌ
క్లిష్టా బింబాధరశ్రీః కుచకలశ రుచా హారితా హార యష్టిః
కాంచీ కాంతిర్హ తాశా స్తన జఘన పదం పాణి నాచ్ఛాద్యసద్యః
పశ్యంతీ సత్రపా సా తదపి విలుళితా ముగ్ధకాంతి ర్ధినోతి॥
౮౩ శ్లో॥ ఈషన్మీలిత దృష్టి ముగ్ధ విలసత్సీత్కార ధారా వశాత్
అవ్యక్తా కుల కేళి కాకు వికసద్దంతాంశు ధౌతాధరమ్
శాంత స్తబ్ధ పయోధరం భృశ పరిష్వంగా త్కురంగీ దృశో
హర్షోత్కర్ష విము క్త నిస్సహా తనో ర్ధన్యో ధయత్యాననమ్॥
౮౪ శ్లో॥ అథ సహసా సుప్రీతం సురతాంతే సా నితాంత ఖిన్నాంగీ
రాధా జగాద సాదర మిద మానందేన గోవిందమ్॥

చతుర్వింశాష్టపదీ - రామక్రియారాగేణ గీయతే

ధ్రువమ్॥ నిజగాద సా యదునందనే క్రీడతి హృదయానందనే

1. కురు యదునందన! చందన శిశిర తరేణ కరేణ పయోధరే
మృగమద పత్రక మత్ర మనోభవ మంగళ కలశ సహోదరే
2. అళికుల గంజన మంజనకం రతినాయక సాయక మోచనే
త్వ దధర చుంబన లంబిత కజ్జల ముజ్జ్వలయ ప్రియ! లోచనే

౮౧ సీ. ఉత్తుంగ కుచములం బొనరు నాథుని నఖ, క్షతపు పోటుల సుప్రతతి నింప
రతజాగరము కెంపు లెసఁగు నేత్రములు, సుధాధరంబు కెంపు తొలుపు నెరప
తమిదీర ముద్దాడి ధవుఁ డ్రోలఁ బ్రుస్సె, నధరంబు గోరంత యధ కొనయఁగ
చెదరిన కురులందు చిక్కి వ్రేలు కుసుమాల, హరికట్టు మాలతీ స్మరణఁ గలుప

గీ. కదలి జారు కాంచీకామకముల కొనలు, కాంచన సుమార్భమై ముంచ, పంచబాణు
బాణ పంచక ముదయమే భక్త మాన్కి, నోరి, సుదతి నే కలఁచెఁ! నచ్చెమువు గాదె!

౮౨ చ. విడివడు కేశపాశమున, వీఁగెడు ముంగురులన్, గపోల మం
డడరు చెమర్పునన్, వడలు నయ్యధరంబున, మేని నిగ్గులన్
గడుజగి లీనమౌ సరుల కట్టను, కాంచిక పెంపు మేరలన్
బడతియు లేచి నాథు గని పాణులఁ గప్పెను సిగ్గుచోటులన్

౮౩ చ. అర విరి కంటఁగాంచి తను నల్లనెయూర్చుచు చిన్నిమాటలున్
విరి పలుతీరుఁ జూపఁ జెదవిన్ గదలించుచు పారవశ్యముల్
దొరకొన మేనుసొమ్మసిలు తొయ్యలి మోమును గాఁగిలించి తా
సరసపు ముద్దులన్ చనుల శాంతికి నించెను శౌరి ధన్యుడై.

మత్తకోకిల.

౮౪ పారవశ్యపు వెల్లలన్ గల భావముంగను మోముతో
సార సౌఖ్యతరంగడోల నెసంగు నెమ్మెయి గోముతో
కోరి సామ్యరసానురాగము గొన్న చిన్నెల సామితో
శౌరితో నిటు రాధ సాదరసక్తితో నను ప్రేమతో

24 వ అష్టపది. సుప్రీతపీతాంబరతాళ శ్రేణి

ప॥ యదునందనుడు తనుఁబొందగా
ముదమున రాధిక పలుకఁగా॥

1. మదనుని మంగళ కలశముల కవలు-మించి సొంపులిట మించురా
యదుపతి! చల్లనికరమున మృగమద - మలరు పత్రికల నుంచరా
2. మరు శరముల విడు కన్నుల కాటుక - చెరగ ముద్దు గొనినావురా
తిరిగి తుమ్మెదలసొంపును మించగ - తీర్చుము కాటుక నీవేగా

3. నయన కురంగ తరంగ వికాస నిరాస కరే శ్రుతిమండలే
మనసిజ పాశ విలాసధరే శుభవేశ! నివేశయ కుండలే

4. భ్రమరచయం రచయంత ముపరి రుచిరం సుచిరం మమ సమ్ముఖే
జితకమలే విమలే పరికర్మయ నర్మజనక మలకం ముఖే

5. మృగమద రసవలితం లలితం కురు తిలక మలిక రజనీకరే
విజిత కళంక కళం కమలానన! విశ్రమిత శ్రమ శీకరే

6. మమ రుచిరే చికురే కురు మానద మనసిజ ధ్వజ చామరే
రతి గళితే లలితే కుసుమాని శిఖండి శిఖండక డామరే॥

7. సరసఘనే జఘనే మమ శంబరదారణ వారణ కందరే
మణిరశనా వసనాభరణాని శుభాశయ! వాసయ సుందరే

8. శ్రీజయదేవ వచసి రుచిరే హృదయం సదయం కురు మండనే
హరి చరణ స్మరణామృత నిర్మిత కలి కలుష జ్వర ఖండనే

౨౫ శ్లో॥ రచయ కుచయోః పత్రం చిత్రం కురుష్వ కపోలయోః
ఘటయ జఘనే కాంచీ మంచ స్రజం కబరీభరే
కలయ వలయ శ్రేణీం పాణౌ పదే కురు నూపురౌ
ఇతి నిగదితః ప్రీతః పీతాంబరోఽపితథాఽకరోత్॥

సర్గాంతశ్లోకాః

౨౬ శ్లో॥ ప్రాత ర్నీల నిచోల మచ్యుత మురస్సంవీత పీతాంబరం
రాధాయాశ్చకితం విలోక్య హసతి స్వైరం సఖీమండలే
వ్రీడాచంచల మంచలం నయనయో రాధాయ రాధాననే
స్వాదుస్మేర ముఖోఽయమస్తు జగదానందాయ నందాత్మజః॥

౨౭ సానందం నందసూను ర్దిశతు పరతరం సమ్మదం మందమందం
రాధా మాధాయ బాహ్వోర్వివర మనుదృఢం పీడయన్ ప్రీతియోగాత్
తుంగౌ తస్యా ఉరోజా వతను వరతనో ర్నిర్గతౌ మాస్మభూతాం
పృష్ఠం నిర్భిద్య తస్మా ద్బహిరితి వలితగ్రీవ మాలోకయన్ వః.

3. తలఁగు లేళ్ళవలె దోలఁకుచూపు లివి-వలపు టలల నిదె నిల్పరా
తలిరుల నతనుని ఖడ్గములటు చెవి - తమ్మెల కమ్మలు గొల్పరా
4. తుమ్మెదచాల్ కమలమ్మునఁ గ్రమ్మిన-పమ్మతి నలకలు మూఁగెరా
నెమ్మొగమున సొగసిమ్మగు నాకవి - నెమ్మిక దువ్వుట బాగురా
5. చిఱుచెమటనొసలి కస్తురితిలకము - చెరిగెను గ్రమ్మరఁగూర్చరా
మెఱసి హిమాంశు కళంక కళోన్నతి - మించగ నీటుగఁదీర్చరా
6 కలయిక సొగసుగ జాఱెను కురులివి - కాముని సురటిని పోలురా
లలి పిరులందున గ్రమ్మర తుఱుమర !-వెలయు నెమ్మిపురి నేలురా
7. కరి చటియనువలె హరి నీప్రేముఁడు-కెరలెను నా హృదయాంనరా
పరమణి రశనను నగలు చీరె తగ - వరదా! కూర్పఁగఁబూనరా
8 నీ పద సంస్మరణామృత సేవన - నిఖిలపాపములఁ దోలురా
ప్రాపగు శ్రీజయదేవు కవనముల - పరమ కృపామతి నేలరా

౮౧ ఉ 'చేర్చర పత్రకాళి నెదఁ, జేయర చెక్కుటఁ జిన్ని చిత్రముల్
కూర్చర కాంచి నా కటిని, గోట్లను చేతికి, పూలు వేణిపైఁ
దార్చర కాళ్ళ కందె' లని తన్వి తనున్ మును కోరకుండనే
కూర్చు రసజ్ఞుఁడై సతియె కోరఁగఁ గృష్ణుఁడు కూర్చ కాఁగునే?

12 వ సర్గాంతపద్యములు.

౮౨ ఉ. నీలఁపుచీర కృష్ణుఁడెప నిండుగ చీరగఁ బచ్చదోవతిన్
దాలిచి రాధ వేసువనె తత్తఱమై చనఁజూచి నెచ్చెలుల్
లీల హసింపఁ, జూచుకొని లేనగవుం దగ సిగ్గుఁగొన్న రా
ధాలలనాననం బరయు, తాహరి లోకముదమ్ముఁ గూర్చుచున్

౮౩ చ. అలతిగఁ జేతులన్ బాదివి యాకొనుకూర్మి భరంపుఁ గౌఁగిటన్
లలనను బూని నిండుచనులన్ హృదినొత్తుచు, మించి వీపుపై
వెలువడకుండఁ జూచుటకు వెన్కకు కంఠము త్రిప్పెనో యనన్
విలసిలు నందనందనుఁడు వే సమకూర్చునుగాక మోదముల్

౮౮ శ్లో॥ ఇత్థం కేళితతీ ర్విహృత్య యమునాకూలే సమం రాధయా
తద్రోమావళి హా_క్తికావలి యుగే వేణీభ్రమం బిభ్రతి
తత్రాహ్లాది కుచప్రయాగ ఫలయోర్లిప్సావతో ర్హా_స్తయోః
వ్యాపారాః పురుషో_త్తమస్య దదతు స్ఫీతాం ముదాం సంపదమ్

౮౯ శ్లో॥ సప్రీతిం తనుతాం హరిః కువలయాపీడేన సార్థం రణే
రాధా పీనపయోధర స్మరణకృత్ కుంభేన సంభేదవాన్
యత్ర స్విద్యతి మీలతి క్షణమపి క్షిప్రం తదాలోకనాత్
కంస స్యాల మభూ జ్జితం జిత మితి వ్యామోహ కోలాహలః॥

౯౦ శ్లో॥ జయశ్రీ విన్యస్తై ర్మహిత ఇవ మందార కుసుమైః
స్వయం సిందూరేణ ద్విప రణముదా ముద్రిత ఇవ
భుజాపీడ క్రీడా హత కువలయాపీడ కరిణః
ప్రకీర్ణా సృగ్బిందు ర్జయతి భుజదండో మురజితః

౯౧ శ్లో॥ యద్గాంధర్వ కళాసు కౌశల మనుధ్యానంచ యద్వైష్ణవం
యచ్ఛృంగార వివేకత_త్త్వ రచనా కావ్యేషు లీలాయితం
తత్సర్వం జయదేవ పండితకవేః కృష్ణైకతానాత్మనః
సానందాః పరిశోధయంతు సుధియ శ్శ్రీగీతగోవిందతః॥

౯౨ శ్లో॥ శ్రీభోజదేవప్రభవస్య రామా దేవీసుత శ్రీజయదేవకస్య
పరాశరాది ప్రియ వర్గ కంఠే శ్రీగీతగోవింద కవిత్వ మస్తు॥

౯3 శ్లో॥ సాధ్వీ మాధ్వీక! చింతా నభవతి భవతః, శర్కరే కర్కశాసి
ద్రాక్షే! ద్రక్ష్యంతి కే త్వా, మమృత! మృతమసి, క్షీర! నీరంరస స్తే
మాకంద! క్రంద, కాంతాధర! ధర న తులాం, గచ్ఛ యచ్ఛంతి భావం
యావచ్ఛృంగార సారం శుభమివ జయదేవస్య వైదగ్ధ్యవాచః

౮౮ చ. అల యమునాతటిన్ గలియు నప్పుడు రాధిక కంఠహార మం
దలి తెలుపైన ముత్తెముల తళ్కును నీలములందు నైల్యమున్
గలిసి వెలుంగుచున్ యమున గంగను చేరుట పోలగా కుచం
బులను ప్రయాగసత్ఫలత బూను ముకుందుకరంబులో ముదన్

౮౯ చ. కువలయపీడమౌ కరిని కుంభములొత్తుచు పోరు వేళ, తా
ప్రవిమల రాధికా స్తనశుభస్మృతి మై క్షణమే చెమర్చి కన్
దివియుచు మూయ, కంసముఖధీరులు చూచియు "చాలు నోడె మా
ధవు" డను గెలి మోహపడ్డ తా హరి మించి కొంతాయి వర్ధిలున్

౯౦ గీ. శుభ జయశ్రీల మందార సుమ చయమున
కువలయాపీడ గజ రణోత్సవ జవమున
మొనసెఁ దాఁ గొన్న సిందూర ముద్రణమున
శౌరి బాహువు కరిరక్త సముదయమున.

కవి ప్రశంస.

౯౧ చ. వలతురొ విష్ణుచింతనల, వాంఛయొ గానకళాప్రపూర్తిపై,
దలఁతురొ సవ్య నవ్య రసతత్పర కావ్య వివేక లీనతన్,
దెలియుడీ; కృష్ణపాదపరధీనిధియౌ జయదేవ పండితుం
డలర నవన్ని గూర్చెనని యష్టపదిన్ గని మాన్యులెల్లరున్.

౯౨ గీ. తల్లి నాకు రామాదేవి, తండ్రి భోజ
దేవు, డే నింక శ్రీజయదేవ కవిని,
ఆ పరాశరుడాది మిత్రాలు, లెన్న
భవ్యమౌ గీతగోవింద కావ్య మలరు.


౯౩ మానిని॥

హా! కరిసంబవు చకోర! నేసరి యానని గర్వము పోలదు మా
ద్వీక! సుధా! మన నేల? రసాలమ! వేము; పయోరస! నీరమవే;
రాకు సమం బబలాధరమా! చను ద్రాక్ష! నినుం గను నెవ్వడు? మే
లౌ కలలన్ జయదేవుని వాక్యములన్ని శుభంబుల నించు నికన్.

## ఆంధ్రాష్టపదీ కృతికర్త వంశము.

౧ గీ. రచన సల్పుట లాత్మానురంజనలకు,
భగవదారాధనకు, యశోభాగ్యములకు,
సత్యబోధకుఁ బూర్విక స్మరణమునకుఁ
గాన మద్వంశ మొకింతగా స్మరింతు.

[శ్రీ మేకా బసవ దండనాథులు]



౨ సీ. కాకతిగణనాథ ఘనసైన్య సేనాని
బసవశూరులు మాకు ప్రాథమికులు
విజయాప్పరాయాధి వీరులు గోల్కొండ
దళవాయి సప్తమాంతరమువారు
వేలూరుగడి ఠివి లీలనేలిన రామ
చంద్రము లామీద వంశప్రథితులు

గోల్‌బర్గ రణసర్గ గురువైభవులు జగ,
న్నాథులా తరువాత యోధవరులు
ధర్మాప్పరాయాఖ్య దనరు వేంకట నర
సింహాప్పరావు వంశీయ ఘనులు

గీ. నరస సింహ వరద తిరుమల సంజీవ శోభనాద్రి నారయాభినుతుల
ప్రబలు నూజవీటిప్రభువు లెందఱొ కల్గు అప్పరాయ నామకాన్వయమున

౩ సీ. కన్నారు నన్ను వేంకట రంగయాప్పరా
యలు నారయామ్మ నిర్మల విభవులు
రాజ రంగయ్యాప్పరాయ బహదరు చెల్ల
యామ్మ ప్రేమను బెంచి రథిపదవికి
ధీరతా సామ్యతా ధీయుతా సారంబు
లొనగూడె గురుదయా ఘనతకలన
మత్ప్రాభవార్ధ సమ్మతులు సుయ్యూరాది
రహి జనపదవాటి రైతుకోటి

గీ. వంశవర్ధనుల్ సుతులను వర తనయల
నేలు గృహవర్తి వేణుగోపాలమూర్తి
వేంకటాద్ర్యప్పరాయండ విశ్వసుజన
హితవిధేయుండ వైష్ణవ మతపరుండ.

౪ సీ. అతి మాన్యులైన మా పితరులు నూజ్వీటి
అప్పరాట్ ప్రభువుల యాశిషమున
వంశాంబలా పతివ్రతల జనక గోత్ర
పితృ మాతృ దత్తమా ప్రేమ కతన
అభిమాన కులదైవ మాగిరిపల్లె శ్రీ
శోభనాద్రి నృసింహు ప్రాభవమున
పూత చరిత్రులా పూర్వాభినవ భార
తీయ ధీరుల దయోద్వేలనమున

గీ. అయిదువేల ముప్పది యెన్మిదవది యైన
కలిశకాబ్దంబు నీశ్వర కార్తికమున

బహుళ పంచమి జయదేవ భవ్య కృతికి
నాంధ్ర పరివర్తనముఁ గంటి హరి కరుణన.

(గ్రంథసమాప్తి పద్యములు)


మ. శర చాపంబులు మాని మానికపు వంశం బున్నతిన్ గేలు దా
మరలం బూని కిరీట మందమగు నీ మౌళిన్ గలాపంబు దా
ల్చి రవాణంబుగ నిల్చినన్ మఱి తగన్ సేవించి సీతా మనో
హర! నా ముచ్చట దీర్చు నప్పుడు గదా యాత్మన్ బ్రశంసించెదన్

మ. అనుమానింపగ నేము శైవులము మే మత్యంత పంచాక్షరీ
మను పారీణుల మౌదు మైన నెపుడున్ మంద స్మిత భ్రాజితా
నన చంద్రుం గపిలాతసీ సుమ సమానద్యోత నిస్తంద్రు కృ
ష్ణుని గోపాలక బాలు నెంచనె తలంచుం జిత్త మాసక్తితోన్.

మ. క్రతుభూమిం జొరఁబోవు గోపగృహ పంక్తింబన్న మెట్లేవు, గో
తతి హుంకారము విన్నఁబల్కెదవు, విద్వద్ఘోషికింబల్క వా
నతి గావింతువు గోపకాంతలకు దాంతశ్రేణికై కోవు యో
గ్యతయే హేతువు? ప్రేమకారణముగాదా దేవ! నీ చర్యకున్

మ. అవతారంబులు గల్గవే హరికి కల్యాణంబులై ధాత్రిలో
నవి పెక్కుల్ గలవైన గోనికర గోపానీక గోపాంగనా
నివహ శ్రేయ మొసంగ జాలెనె కృపా నిర్ణిద్రుఁడౌ కృష్ణమూ
ర్తి వలెన్ వత్సలతాప్తి గావున దదంఘ్రిన్ గొల్తు నెల్లప్పుడున్.

(శ్రీకృష్ణకర్ణామృతమ్)



శ్రీ ఉయ్ఖ్యాఢ తరుజుమా.

శ్రీపతిముద్రణాలయము
కాకినాడ.
౧౯౪౩.

*　　　　　*　　　　　*

సీ.　కఠినమా రూపంబు గన నీది కలకండ!
　　　కోరి నిన్ గాంతు రెవ్వారు ద్రాక్ష!
　ఆద్యక్షరము లోపమగును నీకమృతమా!
　　　నీ రసంబంతయు నీరె క్షీర!
　తెలిసి యేమందువో తియ్యమామిడిపండ!
　　　నలిగి సారము వీడ గలవు చెఱక!
　తులతూగ వీవైన లలనాధరోష్ఠమా!
　　　సమకూడి నీవైన సరియె మధువ!

గీ.　రమ్యతమమైన జయదేవు రచనలోన
　సరస శుభభావములుఁగూడి వరలుగాన
　దగుదు మాధుర్య మందను తలఁపులూనఁ
　బోలదింక మాధ్వీకపుం బున్నవ తేనె!

